TJ99 NEWS అనుక్షణం జనం కోసం
WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epaperteluguj yothidaily.in
PRGI NO TGTEL/25/A2223
# తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు
సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 60 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | మంగళవారం7 జూలై 2026 | పేజీలు : 6 | వెల : 4-00
PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

## ధరణి అక్రమాలపై
# సీఐడీ!

- మొత్తం 8 లక్షల లావాదేవీల పరిశీలన
- ఫోరెన్సిక్ ఆడిట్‌లో 22 వేల అనుమానాస్పద లావాదేవీల గుర్తింపు
- 15 రోజుల్లో నివేదిక సమర్పించనున్న ప్రత్యేక అధికారుల కమిటీ
- నివేదిక అనంతరం లోతైన దర్యాప్తు జరిపించే యోచనలో ప్రభుత్వం



హైదరాబాద్

బీఆర్ఎస్ అధికారంలో ఉండగా ధరణి పోర్టల్ ద్వారా జరిగిన భూముల రిజిస్ట్రేషన్ లావాదేవీల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై లోతైన దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఫోరెన్సిక్ ఆడిటింగ్‌తో పాటు ప్రత్యేక కమిటీ విచారణకు ఆదేశించిన ప్రభుత్వం.. ఈ రెండు నివేదికల ఆధారంగా తదుపరి చర్యలకు సిద్ధమవుతోంది. అందులో భాగంగా సీఐడీ లేదా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణ జరిపించాలని - మిగతా3లో



## ఉగ్రం' రైఫిల్‌కు కేంద్రం పచ్చజెండా

- హైదరాబాదీ స్టార్టప్ ఘనత
- ఆర్మీ, హోం శాఖ కీలక పరీక్షలను పూర్తిచేసిన 'ఉగ్రం' రైఫిల్
- హైదరాబాద్‌కు చెందిన 'ద్విప డిఫెన్స్, డీఆర్‌డీఓ సంయుక్తంగా అభివృద్ధి
- సీఆర్పీఎఫ్, ఐటీబీపీ వంటి కేంద్ర బలగాల్లోకి ప్రవేశానికి మార్గం సుగమం
- ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో దేశీయంగా తయారీ

## అంచనాకొచ్చారు... ఆలోచన మార్చారు



- వేగంగా కదులుతున్న ఆప్షన్లు
- మాక్ కౌన్సెలింగ్ తర్వాత మారుతున్న సీన్
- సీటొచ్చే కాలేజీలపై కచ్చితంగా గురి
- ఒక్క రోజులోనే లక్షల్లో ఆప్షన్ల మార్పు
- 10న తొలి విడత సీట్ల కేటాయింపు

హైదరాబాద్

ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో మాక్ సీట్ల కేటాయింపు తర్వాత వేగంగా ఆప్షన్లు మారుతున్నాయి. ఒక్క రోజులోనే 36 లక్షలకుపైగా ఆప్షన్లను విద్యార్థులు మార్చుకున్నారు. మార్పులు, చేర్పులకు మంగళవారం వరకూ గడువు ఉంది. ఇది ముగిసే నాటికి ఆప్షన్ల మార్పు మరో పది లక్షలు పెరిగే అవకాశం ఉంది. కొంతమంది విద్యార్థులు ఆప్షన్లు - మిగతా3లో

## ఆలయానికి కొత్తగా సీఈఓ



- చందా చోరీ ఉదంతంతో మసకబారిన అయోధ్య రామమందిర ప్రతిష్టను పునరుద్ధరించేందుకు చర్య
- ముగ్గురు సభ్యుల కమిటీకి సీఈఓ ఎంపిక బాధ్యతలు
- చంపత్ రాయ్ రాజీనామా ఆమోదం
- తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా కృష్ణ మోహన్ నియామకం
- శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కీలక భేటీలో నిర్ణయాలు

## చర్చల యుద్ధానికి సిద్ధం

- కీలక బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం
- రాజ్యాంగ సవరణ బిల్లు
- వీగిపోవడంతో ఈసారి ముందస్తు వ్యూహంతో బరిలోకి బీజేపీ
- ప్రజాసమస్యలపై నిలదీసేందుకు సిద్ధమవుతున్న విపక్షాలు



## ఎట్టకేలకు ఆల్మట్టికి వరద



- 1,239 క్యూసెక్కుల నీరు వచ్చి చేరిక
- సీజన్‌లో ఇదే తొలి ప్రవాహం
- నిరాశపరిచిన జూన్.. జూలై, ఆగస్టు పైనే ఆశలు
- ఎగువన భారీ వర్షాలు కురిస్తేనే శ్రీశైలం, సాగర్‌కు వరద

హైదరాబాద్:

కృష్ణా బేసిన్‌లో ఎగువన కర్ణాటకలోని ఆల్మట్టి జలాశయానికి ఎట్టకేలకు వరద ప్రారంభమైంది. పశ్చిమ కనుమల్లో వర్షాలు కురవడంతో సోమవారం ఉదయం 6 గంటలకు జలాశయానికి 1,239 క్యూసెక్కుల వరద ప్రారంభమైంది. ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావం నెలకొని ఉండడంతో జలాశయానికి ఆలస్యంగా వరద ప్రారంభమైంది. ఆల్మట్టి జలాశయం గరిష్ట నిల్వ సామర్థ్యం 129.72 టీఎంసీలు కాగా, గతేడాది సరిగ్గా ఇదే సమయానికే నిల్వలు 92.17 టీఎంసీలకు చేరడంతో, గేట్లు ఎత్తి లక్ష - మిగతా3లో



## పక్కనే ఉన్న ఆంధ్రాను చూసి కర్ణాటక చాలా నేర్చుకోవాలి

- కేంద్రమంత్రి కుమారస్వామి
- కర్ణాటక సర్కార్‌పై కేంద్ర మంత్రి కుమారస్వామి విమర్శలు
- అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్‌ను చూసి నేర్చుకోవాలని హితవు
- రాజకీయాలకు అతీతంగా ఏపీ నేతలు ఏకమవుతారని ప్రశంస
- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్యాకేజీ, అనకాపల్లి ప్రాజెక్టును ప్రస్తావించిన కుమారస్వామి
- కర్ణాటకలో మైనింగ్ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వమే అడ్డంకి అని ఆరోపణ

## పర్యాటక ప్రాంతంగా
# దుర్గం చెరువు




- ఫ్యూచర్ సిటీలోని అటవీ భూములను అంతర్జాతీయ స్థాయిలో తీర్చి దిద్దాలి
- ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో పర్యాటకశాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- ఫ్యూచర్ సిటీలోని అటవీ భూములను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని, ట్రాఫిక్ మళ్లించి బ్రిడ్జిలపై పర్యాటకుల కోసం ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు
- అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలి

హైదరాబాద్

హైదరాబాద్ కోర్ అర్బన్‌లో టూరిజం విస్తృతంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో పర్యాటక శాఖ ఉన్నతాధికారులతో రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. తారామతి, బారామతిని మరింత అభివృద్ధి చేయాలని, దుర్గం చెరువును పూర్తిస్థాయి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని సీఎం తెలిపారు. మంజీరా, దిల్ కుషా గెస్ట్ హౌజ్‌లను ఆధునికీకరించాలని చెప్పారు. క్యూర్ పరిధిలోని అటవీ భూములను పర్యాటక శాఖతో కలిసి ఎకో టూరిజంగా అభివృద్ధి చేయాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఫ్యూచర్? సిటీలో అటవీ భూములను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి తెలిపారు. అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని, దీని కోసం స్పెషల్ ఆఫీసర్‌ను - మిగతా3లో

## మల్కాపూర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ( టీ యూ డబ్లు జె ) జిల్లా మహాసభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి.





**తెలుగు జ్యోతి న్యూస్ జులై 6 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.**

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ (హాల్ గోకుల్ గార్డెన్స్) లో సోమవారం నాడు జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి జిల్లా మహాసభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ( టి యు డబ్ల్యూ జే ,)జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి మాట్లాడుతూ ఈనెల 9న సంగారెడ్డి టీఎన్జీవోస్ భవన్ లో నిర్వహించనున్న మహాసభకు జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి జిల్లా జర్నలిస్టు తో పాటు రాష్ట్రస్థాయి జర్నలిస్టు నాయకులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో డి ప్రేమానందం తెలుగు జ్యోతి సంగారెడ్డి జిల్లా బాధ్యులు , జర్నలిస్ట్ పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుల్ని బండారు యాదగిరిని జర్నలిస్టులు శాలువాతో సత్కరించారు. కొండాపూర్ మండలం అధ్యక్షులు రమేష్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు రామప్ప, జర్నలిస్టులు మాణిక్యం, మహేష్ కుమార్, రవి, నర్సింలు, శ్రీకాంత్ రెడ్డి, హైమద్ ఖాన్, శ్యామ్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు మండల టాపర్ 574 జె. సాయి ప్రసిద్ధ ఘన విజయం






**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 6**

పదో తరగతి తెలంగాణ రాష్ట్ర బోర్డు పరీక్షల్లో కొత్తూరు మండలానికి చెందిన లిటిల్ ఏంజెల్స్ హై స్కూల్ విద్యార్థిని జె. సాయి ప్రసిద్ధ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మండల టాపర్‌గా నిలిచింది. 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి తొలి స్థానం దక్కించుకోవడం ద్వారా పాఠశాలకు, కుటుంబానికి గర్వకారణంగా నిలిచింది. టిల్ ఏంజెల్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ కడెంపల్లి పార్వతి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యను అభ్యసించిన సాయి ప్రసిద్ధ, క్రమశిక్షణతో కూడిన చదువు, పట్టుదల, నిరంతర శ్రమతో ఈ విజయాన్ని అందుకుంది. ఆమె కొత్తూరు మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్ జె. అనిత శ్రీనివాస్ గౌడ్ కుమార్తె.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సాయి ప్రసిద్ధను అభినందిస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఎంతో ముఖ్యమని ఈ విజయం మరోసారి నిరూపించిందని పేర్కొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ ది వర్ధంతి




**తెలుగు జ్యోతి జూలై 06 హైద్రాబాద్:**

వార వారం పూలర కార్యక్రమంలో ఈరోజు బాబు జగ్జీవన్ రామ్ ది వర్ధంతి ఉండే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోడబండ నుంచి పోస్ట్ మెన్ రాములన్న గారు అదేవిధంగా బాలాజీ కోసామి గారు అదే విధంగా ధర్మేందర్ గారు అదేవిధంగా గోవర్ధన్ అన్నగారు అదేవిధంగా స్వామి పురా స్వామి గారు అనేక మంది ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ నివాళులర్పించి ఘనంగా జరిపించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్న కమిటీ తరపునుంచి ఈ అధ్యక్ష వహించిన దూరపల్లి రమేష్ చైర్మన్ దూలపల్లి సురేష్ గారు మహనీయ చౌరస్తాలో ఈ కార్యక్రమానికి ఘనంగా జరిపినందుకు ధన్యవాదాలు జై భీమ్ జై జై భీమ్ జై జీవన్ జయ జయ జీవన్

## కొత్తూరులో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించిన మున్సిపల్ బిజెపి అధ్యక్షులు అమడపురం రణధీర్ గౌడ్



**తెలుగు జ్యోతి న్యూస్‌షాద్ నగర్ ప్రతినిధి జులై 6**

భారతీయ జనతా పార్టీ సిద్ధాంత రూపకర్త, గొప్ప జాతీయవాది డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ దేశ సమగ్రత కోసం చేసిన త్యాగం చిరస్మరణీయమని బీజేపీ కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు అమడపురం రణధీర్ గౌడ్ పేర్కొన్నారు.డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో రణధీర్ గౌడ్ మాట్లాడుతూ దేశ ఐక్యత, అఖండత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు.ఆర్టికల్ 370ను వ్యతిరేకిస్తూ "ఒక దేశంలో రెండు విధానాలు, రెండు ప్రధానులు, రెండు జెండాలు ఉండకూడదు" అనే నినాదంతో దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టి జాతీయ సమైక్యతకు బాటలు వేసిన నాయకుడిగా ఆయనను గుర్తుచేశారు. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ప్రతి బీజేపీ కార్యకర్త ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తూరు మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కోస్గి మల్లేష్, నాగనీ సురేందర్, ఉపాధ్యక్షులు వడ్ల ప్రభాకర్, ఏనుగు విజయభాస్కర్ రెడ్డి, యువమోర్చా మున్సిపాలిటీ అధ్యక్షుడు మైలారం శ్రీశైలం, ఏనుగు రాఘవేందర్ రెడ్డి, కొత్తూరు మండల ప్రధాన కార్యదర్శి గొడుగు గణేష్, వనం శ్రీను, గట్టు శివలింగం, పిట్టల శేఖర్, శ్రీశైలప్ప, అరవింద్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీహారిత గుడిమెళ్ల సత్యభామగా అదరగొట్టింది... 2 గంటల 20 నిమిషాల భామాకలాపం ప్రేక్షకులను కుర్చీలకు కట్టిపడేసింది!





**తెలుగు జ్యోతి జూలై 06 హైద్రాబాద్ ;**

రెండు గంటల ఇరవై నిమిషాలు... ఒక్క ప్రేక్షకుడు కూడా లేవలేదు! కారణం... అద్భుతమైన భామాకలాపం. హైదరాబాద్‌లో జరిగిన ఈ సాంస్కృతిక వేడుక అందరి దృష్టిని ఆకర్షించింది.ఈ రోజుల్లో సంపూర్ణ భామాకలాపాన్ని ప్రదర్శించడం చాలా అరుదు. అయితే గురువుల సాహసోపేత నిర్ణయం, శిష్యుల కఠోర సాధనతో ఈ అపూర్వ ప్రదర్శన విజయవంతమైంది.సత్యభామగా నటించిన శ్రీహారిత గుడిమెళ్ల ఈ కార్యక్రమానికే ప్రధాన ఆకర్షణగా నిలిచారు. శ్రీనివాస్ గుడిమెళ్ల, రాగసుధ దంపతుల కుమార్తె, ప్రముఖ గాయని శ్రీహారిణి చెల్లెలైన శ్రీహారిత తన అద్భుతమైన అభినయంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.ఆరాధ్యుల ప్రత్యంగి షోడశి పోషించిన శ్రీకృష్ణుని పాత్ర కూడా సభలో ప్రత్యేక ప్రశంసలు అందుకుంది.మాధవి పాత్రలో గురు రత్న డా. చింతా శివ ఆదినారాయణ గారు, సత్యభామతో సాగించిన చమత్కార సంభాషణలు సభలో నవ్వుల జల్లు కురిపించాయి.మహాకవి పోతన, ముక్కు తిమ్మన పద్యాలతో సాగిన ఈ సంపూర్ణ భామాకలాపం కూచిపూడి యక్షగానానికి కొత్త జీవం పోసిందని కళాభిమానులు అభిప్రాయపడ్డారు.

## రేబిస్ నివారణే లక్ష్యం.. నందిగామలో కుక్కల ఉచిత టీకాల వేస్తున్న గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ





**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 6**

నందిగామ మండల కేంద్రంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో కుక్కల ద్వారా మనుషులకు వ్యాపించే రేబిస్ వ్యాధిని అరికట్టే లక్ష్యంతో ఉచిత యాంటీ-రేబిస్ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టగా, గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొమ్ము కృష్ణ మాట్లాడుతూ, పెంపుడు కుక్కలతో పాటు వీధి కుక్కలకు కూడా తప్పనిసరిగా రేబిస్ టీకాలు వేయించడం ద్వారా ప్రాణాంతక వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. ప్రజలు తమ పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహ, వార్డు సభ్యులు పట్నం కృష్ణ, అగ్గి ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కేశ మౌని రామచందర్, జనరల్ సెక్రెటరీ బి నరేందర్ రెడ్డి, అగ్గి కృష్ణ గౌడ్, అభి రెడ్డి, జేవీఓ వనజాత, లింగం, పశువైద్య శాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దక్షిణ శాసన సభ్యులు " వంశీ కృష్ణ యాదవ్ "ని కలిసిన సీఆర్ఎంటీ ఉపాధ్యాయ బృందం మీ అందరికీ న్యాయం చేస్తాం....

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:**



ఇటీవల విశాఖపట్నం దక్షిణ శాసన సభ్యులు వంశీ కృష్ణ యాదవ్ ని సీఆర్ఎంటీ ఉపాధ్యాయ బృందం కలిసి ఏపీ లో డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా మెరిట్ , రోస్టర్ మరియు రిజర్వేషన్ పద్దతిలో డిగ్రీ, బీఈడీ మరియు టి ఈ టి మెరిట్ ఆధారముగా , 14 సంవత్సరాల నుండి 3318 మంది సిఆర్ఎం టీచర్ గా పనిచేసిఉన్నాము.సమగ్ర శిక్ష (ఎస్ ఎస్ ఏ)14 ఒప్పంద ప్రాతిపదికన( కాంటాక్ట్ బేసిక్)పనిచేస్తున్న సిఆర్ఎం టీచర్ లను విద్యాశాఖలోకి విలీనం చేసి, మా అందరినీ క్రమబద్ధీకరణ/ ఎం టి ఎస్ చేయవలసిందిగా కోరుచున్నాము.10-07-2023 లో జీవో నెం. 65 ప్రకారముగా క్లస్టర్ రిసోర్స్ పర్సన్( సీఆర్పీ) గా ఉన్న మా అందరినీ క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్( సిఆర్ఎంటి) లుగా గత ప్రభుత్వం మార్పు చేసి పాఠశాలలో బోధించుట కొరకు నియమించబడ్డాముఅని చెప్పి వినతి పత్రం అందచేశారు. త్వరలో దీనికి కూటమి ప్రభుత్వం ద్వారా పరిష్కారం చేసి సీఆర్ఎంటీ వాళ్ళకి న్యాయం చేస్తాం అని వంశీ కృష్ణ తెలియచేయడం జరిగింది..

# అధికారుల నిర్లక్ష్యంలో ప్రజల ప్రాణాలకు ముప్పు





**రోడ్డుపై ప్రమాదకరంగా పడి ఉన్న తీగలు... ప్రమాదానికి గురైన ద్విచక్ర వాహనదారుడు... తప్పిన భారీ ప్రమాదం**

పటాన్‌చెరు, జూలై 6 (తెలుగు జ్యోతి)
: రిపోర్టర్ -- మన్నె ప్రసాద్

అమీన్పూర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల భద్రతపై అధికారుల నిర్లక్ష్యం మరోసారి ప్రశ్నార్థకంగా మారింది. బీరంగూడ కేఎస్ఆర్ కాలనీ, రోడ్ నెం.4లో రోడ్డుపై నిర్లక్ష్యంగా పడి ఉన్న తీగల కారణంగా ఓ ద్విచక్ర వాహనదారుడు ప్రమాదానికి గురైన ఘటన స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ప్రాణనష్టం జరగలేదు. అయితే చిన్నపిల్లలు, వృద్ధులు లేదా వేగంగా వెళ్తున్న వాహనదారులు ఈ పరిస్థితిలో చిక్కుకుని ఉంటే తీవ్ర విషాదం జరిగేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఘటనతో అమీన్పూర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల భద్రతపై సంబంధిత శాఖల పర్యవేక్షణ ఎంతవరకు ఉందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రోడ్డుపై రోజుల తరబడి ప్రమాదకరంగా పడి ఉన్న తీగలను ఎవరూ గుర్తించకపోవడం, తొలగించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు విమర్శిస్తున్నారు.

**ఈ ప్రమాదానికి బాధ్యత ఎవరిది**

రోడ్డుపై ప్రమాదకరంగా పడి ఉన్న తీగలను తొలగించాల్సిన బాధ్యత ఎవరిది విద్యుత్ శాఖ అధికారులదాముున్సిపల్ సానిటేషన్ విభాగానిదా ఇంజినీరింగ్ విభాగానిదా రోడ్ల నిర్వహణ బాధ్యత వహించే అధికారులదా ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ పరిస్థితికి ఏ శాఖ బాధ్యత వహిస్తుందో సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ం

**కరెంట్ బిల్లు ఆలస్యమైతే వెంటనే చర్యలు... మరి**

ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే తీగలను ఎవరు తొలగిస్తారు.విద్యుత్ బిల్లు చెల్లించకపోతే అధికారులు ఇంటి వద్దకే వచ్చి విద్యుత్ సరఫరాను నిలిపివేస్తారు. కానీ ప్రజలు ప్రతిరోజూ ప్రయాణించే రహదారిపై ప్రమాదకరంగా పడి ఉన్న తీగలను మాత్రం ఎందుకు గుర్తించలేకపోతున్నారు.ప్రజల ప్రాణాల కంటే బిల్లుల వసూలుకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారా.అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**ప్రజలు చెత్త వేస్తే భారీ జరిమానాలు... మరి ఈ నిర్లక్ష్యానికి బాధ్యులెవరు.**

రోడ్డుపై చెత్త వేస్తే రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు జరిమానాలు విధించే అధికారులు... ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే పరిస్థితులు నెలకొన్నప్పుడు బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు. ఈ నిర్లక్ష్యానికి ఎవరికైనా బాధ్యత ఉందా. లేదా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**రోడ్డు పనులు సగంలోనే... పర్యవేక్షణ పూర్తిగా గాలికొదిలేశారా.**

చోటుచోట్ల అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులు, రహదారులపై పడివున్న తీగలు, గుంతలు, ఇతర ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫీల్డ్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రాణం పోతేనే స్పందిస్తారా.**

ఒక ద్విచక్ర వాహనదారుడు ప్రమాదానికి గురికావడం సరిపోదా. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు లేదా ఇతర వాహనదారులు తీవ్రంగా గాయపడితే లేదా ప్రాణాలు కోల్పోతేనే అధికారులు స్పందిస్తారా.

**ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కాదు...**

ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే అధికారుల బాధ్యత కాదా అని ప్రజలు నిలదీస్తున్నారు. సానిటేషన్ విభాగం ఏమి చేస్తోంది.విద్యుత్ శాఖ ఏమి చేస్తోంది.సానిటేషన్ సిబ్బంది క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారా విద్యుత్ శాఖ అధికారులు రహదారులపై ఉన్న ప్రమాదకర తీగలను గుర్తిస్తున్నారా ఇంజినీరింగ్ అధికారులు రోడ్ల పరిస్థితిని పరిశీలిస్తున్నారా. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గమనించే వ్యవస్థ ఉందా. అనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.

**ప్రజల ప్రధాన డిమాండ్లు**

రోడ్డుపై ఉన్న ప్రమాదకర తీగలను వెంటనే తొలగించాలి. ఘటనపై బాధ్యులైన శాఖను గుర్తించి చర్యలు తీసుకోవాలి. అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయాలి. అమీన్పూర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని కాలనీల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ప్రమాదకర పరిస్థితులను వెంటనే తొలగించాలి.

ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలి.

"ప్రజల ప్రాణాలకు విలువ లేదా.

**అమీన్పూర్ ప్రజలు ఇప్పుడు ఒక్కటే ప్రశ్నిస్తున్నారు...**

"ఇంకెంత నిర్లక్ష్యం? ప్రమాదం జరిగిన తర్వాత కాదు... ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులది కాదా. ఈ ఘటనపై సంబంధిత శాఖలు వెంటనే స్పందించి, బాధ్యతలను స్పష్టం చేసి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

# ప్రభుత్వ పాఠశాలల దుస్థితి... అమీన్పూర్‌లో విద్యా వ్యవస్థపై నిర్లక్ష్యమా.

టీచర్లు లేరు... తాగడానికి నీళ్లు లేవు...
విద్యార్థుల భవిష్యత్తు ఎవరి బాధ్యత.
నర్రేగుడ ప్రాథమిక పాఠశాలలో తీవ్ర ఉపాధ్యాయుల కొరత...
అమీన్పూర్ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల సమస్యలు...
విద్యాశాఖ స్పందించాలంటున్న తల్లిదండ్రులు

అమీన్‌పూర్, జూలై 6 తెలుగు జ్యోతి.
రిపోర్టర్ మన్నె ప్రసాద్







అమీన్‌పూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు తీవ్ర సమస్యలతో సతమతమవుతున్నాయి. ఒకవైపు ఉపాధ్యాయుల కొరతతో విద్యాబోధన దెబ్బతింటుంటే, మరోవైపు తాగునీటి వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నా, అందుకు తగిన ఏర్పాట్లు చేయడంలో విద్యాశాఖ విఫలమైందని తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వంద మందికి పైగా విద్యార్థులు... ఇద్దరు ఉపాధ్యాయులేఅమీన్‌పూర్ మండలం నర్రేగుడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 95 మంది విద్యార్థులు, యూకేజీలో 17 మంది చిన్నారులు చదువుతున్నారు. మొత్తం వందకు పైగా విద్యార్థులకు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు.

ఒక్కో ఉపాధ్యాయుడు ఒకేసారి రెండు, మూడు తరగతులకు బోధించాల్సి రావడం, అదే సమయంలో పరిపాలనా బాధ్యతలు కూడా నిర్వహించాల్సి రావడంతో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందడం కష్టంగా మారిందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టీచర్లు లేక పిల్లల చదువుపై ప్రభావంఉపాధ్యాయుల కొరత కారణంగా ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపడం సాధ్యం కావడం లేదని, చిన్నారుల పునాది విద్య దెబ్బతింటోందని గ్రామస్థులు చెబుతున్నారు. విద్యా ప్రమాణాలు పడిపోకుండా ఉండాలంటే వెంటనే అదనపు ఉపాధ్యాయులను నియమించాలని వారు కోరుతున్నారు. తాగుదామంటే నీళ్లు లేవు... ఇదేనా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి.ఉపాధ్యాయుల కొరత ఒక్కటే కాదు... అమీన్పూర్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి సమస్య కూడా విద్యార్థులను వేధిస్తోంది. పాఠశాలకు వచ్చే చిన్నారులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థులు చదువుకోవాలా... లేక మంచినీటి కోసం ఎదురు చూడాలా. అంటూ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.

**విద్యార్థుల సంక్షేమం ఎవరి బాధ్యత.**

ఒకవైపు టీచర్లు లేక తరగతులు సక్రమంగా సాగడం లేదు. మరోవైపు తాగునీటి వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని అద్దం పడుతోందని స్థానికులు విమర్శిస్తున్నారు.

తల్లిదండ్రుల ఆవేదన"పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్నాం. కానీ టీచర్లు లేరు... తాగడానికి నీళ్లు లేవు... ఇలాంటి పరిస్థితుల్లో మా పిల్లల భవిష్యత్తు ఎలా ఉంటుంది?" అని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్థుల డిమాండ్లునర్రేగుడ ప్రాథమిక పాఠశాలకు వెంటనే కనీసం ఇద్దరు అదనపు ఉపాధ్యాయులను కేటాయించాలి.అమీన్పూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యాన్ని అత్యవసరంగా కల్పించాలి.విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకురావాలి. విద్యాశాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పాఠశాలలను పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించాలి."పాఠశాలలు నడుస్తున్నాయా... లేక సమస్యలతోనే నెట్టుకొస్తున్నాయా.

అమీన్‌పూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న ఉపాధ్యాయుల కొరత, తాగునీటి సమస్యలు, ఇతర మౌలిక వసతుల లోపాలపై విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు

## పెంజర్ల గ్రామపంచాయతీపై డీఎల్‌పీఓ వరలక్ష్మి ఆకస్మిక తనిఖీ



**రికార్డులు, పాఠశాలలు, మధ్యాహ్న భోజన పథకంపై సమగ్ర పరిశీలన**
**డీఎల్‌పీఓకు శాలువాతో సన్మానం చేసిన సర్పంచ్ ఎర్రోళ్ల జగన్**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 7

కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామపంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి (డీఎల్‌పీఓ) వరలక్ష్మి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంతో పాటు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామంలోని మౌలిక సదుపాయాల పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకున్న డీఎల్‌పీఓ వరలక్ష్మిని సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యాలయంలోని పరిపాలనా రికార్డులను పరిశీలించిన ఆమె, వాటిని నిబంధనల మేరకు ఎప్పటికప్పుడు నవీకరించాలని అధికారులకు సూచించారు.తదుపరి పాఠశాలలను సందర్శించిన డీఎల్‌పీఓ విద్యార్థుల హాజరు, తరగతి గదుల నిర్వహణ, పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం అమలు, ఆహార నాణ్యత, వంటశాల పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు పాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణాన్ని కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గౌస్, ఉప సర్పంచ్ శాంతన్ రెడ్డి, వార్డు సభ్యులు కే. వేదాంత చారి, అర్బాస్, ఆర్. రాములు, కె. మైబుజ్జి, మంద మాధవి, కాటం రమాదేవి, డీలర్ రాజేందర్ రెడ్డి, దేశాల జైపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధ్యక్షులు గా నరసింహమూర్తి,గౌరవ అధ్యక్షులు గా శ్రీనివాస్ లకు రాష్ట్ర పౌండర్ చే ఘన సన్మానం.




**శ్రీకాకుళం జిల్లాలో"ఘ్రాజెజీా -యూనియన్ ' నూతన కమిటీ ఎంపిక..**

తెలుగు జ్యోతి న్యూస్ గుంటూరు :

జూలై 5న గుంటూరు లో జరిగే రాష్ట్ర 'మహా సభ లో శ్రీకాకుళం నుండి సీనియర్ జర్నలిస్ట్ గురుగుబెల్లి వరాహ నరసింహ మూర్తి అలాగే గౌరవ అధ్యక్షులు గా సనపల శ్రీనివాస్ రావు లకు రాష్ట్ర పౌండర్ చల్ల గుండ్ల రామ కృష్ణ చౌదరి ఘనంగా సన్మానం కార్యక్రమం చేపట్టారు. ఉపాధ్యక్షులు గా పాతిన రాంమోహనరావు, ప్రధాన కార్య దర్శి గా దవల శ్రీనివాసరావు, కార్యదర్శి గా జి. గోవిందరాజులు, సహాయ కార్యదర్శి గా.. గురుగుబెల్లి అనిల్, కోశాది కారి గా... తమ్మినేని త్రినాథ రావు లకు రాష్ట్ర పౌండర్ దుస్సాలు వలను కప్పి ఘనంగా సన్మాన కార్యక్రమం ను గుంటూరు లోగల పెన్సనర్ల 'భవనములో చేపట్టారు. మొదటి గా రాష్ట్ర"ఘ్రాజెజీా -అధ్యక్షులు గా సుబ్బారావు కి నూతనము గా. పట్టంగట్టారు. ఈ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు అయిన సుబ్బారావు ఆధ్వర్యంలోజరిగింది. ముందుగా రాష్ట్ర వ్యవస్తా పక అధ్యక్షులు చల్ల గుండ్ల రామకృష్ణ చౌదరి మాట్లాడుతూ..యూనియాన్లోఉన్న ప్రతీ ఒక్క జర్నలిస్ట్ కీ కనీసము 3సెంట్లు కు తక్కువలేకుండా స్థలం ఇస్తూ పక్కా ఇళ్ళు నిర్మించే లా ప్రభుత్వం తో పోరాటం చేయాలిసి ఉందనీ, అలాగే 50 సశీ"లు దాటిన ప్రతీ ఒక్క జర్నలిస్ట్ కూ కనీసం నెలకు 10వేలు రూపాయలు తగ్గ కకుండా పింఛన్ సదుపాయం కల్పించేలా ప్రభుత్వం తో పోరాటం చేయాలని సమావేశములో పిలుపు నిచ్చారు. జర్నలిస్ట్ హక్కుల కోసం అవసరమైతే ప్రభుత్వం పోరాడుతామని అన్నారు.ఈ యూనియన్ రాష్ట్ర ము లోగల వివిధ జిల్లా లలో ఉన్న సభ్యులు అందరి యొక్క సంక్షేమం కోసము పోరాడు తుందనీ.. వృత్తినే అంకిత భావముతో నమ్ముకొన్న పని చేస్తున్న ఎందరో జర్నలిస్టులు ఘోరం రము గా బలై పోతున్నారనీ తన తీవ్ర మైన ఆ వేదనను సమావేశములో మాట్లాడు తూ వ్యక్తం చేశారు. మా"ఘ్రాజెజీా -యూనియన్ లో ఉన్న ప్రతీ జర్నలిస్టు కూ కనీస సౌకర్యాలు ప్రభుత్వం కల్పించేంత వర కూ ప్రభుత్వం తో పోరాటం చేస్తా మనీ అసలు ప్రభుత్వాలు జర్నలిస్ట్ లను పట్టించు కోక పోతే? జర్నలిస్ట్ లు పైన ఆదా ర పడ్డ వారి యొక్క కుటుంబాలు ఎలా మను గడను సాగిస్తా రనీ ఈ విషయం లో.. అధికార పార్టీ కీ చెందిన నాయకులు ఆలోచన చేయాలిసిన అవసరం ఎంతైనా ఉందని ఆ యన సమావేశం లో బహిరంగ ముగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నకు రాష్ట్ర నలు మూలలు నుంచి పలువురు జర్నలిస్ట్ లు భారీ ఎ త్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమం నకు "ఘ్రాజెజీా -యూనియన్ కు చెందిన నాయకులు, కాటా రామారావు, బుచ్చిబాబు, మల్లి కార్జున రావు, ఎన్ వి కృష్ణా రెడ్డి, కర్ణాటి కోటేశ్వరరావు, మురళీ, జానీ, కరుణాకర్ మున్నగు పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. అలాగే ఈ యూనియన్ కు చెందిన వివిధ జిల్లాల నుండి వచ్చిన జిల్లా టీము లకు రాష్ట్ర పౌండర్ చల్ల గుండ్ల 'రామ కృష్ణ చౌదరి ఈ యూనియన్ కు చెందిన రాష్ట్ర నాయకుల చే ఘనము 'సన్మాన ' కార్యక్రమం ను చేపట్టారు.

# యువత చిన్న ఉద్యోగంతో మొదలై ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి





**: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

తెలుగు జ్యోతి న్యూస్ బహదూర్‌పల్లి, జూలై 6

యువత చిన్న ఉద్యోగంతో తమ ప్రస్థానాన్ని ప్రారంభించినప్పటికీ, నిరంతర కృషి, నైపుణ్యాభివృద్ధితో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు. బొట్టు బొట్టు నీరు కలిసి నదిగా మారినట్లే, చిన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే జీవితంలో గొప్ప విజయాలను సాధించవచ్చని ఆయన అన్నారు.
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బహదూర్‌పల్లిలో ఉన్న కేఎం. పాండు మెమోరియల్ వొకేషనల్ జూనియర్ కళాశాల వేదికగా ఇంటర్మీడియట్ వొకేషనల్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కేఎం. పాండు మెమోరియల్ వొకేషనల్ జూనియర్ కళాశాల చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ప్రతి సంవత్సరం వందలాది మంది విద్యార్థులకు విద్యతో పాటు జాబ్ మేళాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రశంసనీయమన్నారు. ప్రభుత్వ వొకేషనల్ విద్యాభివృద్ధికి సహకరిస్తున్న జేఈటీఎల్, ఏవీ రావు పవనపుత్ర ఎంటర్‌ప్రైజెస్తో పాటు ఈ కార్యక్రమానికి సహకరించిన అన్ని సంస్థలు, దాతలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలకు ఎంపికైన యువత మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, వారి భవిష్యత్తుకు బలమైన పునాదిని వేస్తాయని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో దాదాపు 30 ప్రముఖ కంపెనీలు పాల్గొని విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా, అర్హులైన అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేశాయి. అనంతరం ఎంఎస్ఎన్ ల్యాబొరేటరీస్లో ఉద్యోగాలు పొందిన నలుగురు విద్యార్థులకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నియామక పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ షేక్ మైమూన్, డీఐఈఓ కిషన్, ఇంటర్మీడియట్ వొకేషనల్ ఎడ్యుకేషన్ విభాగం జాయింట్ సెక్రటరీ జోత్స్న, ఆర్డీఎస్ఐఈ ఏడి ఉషేంద్ర, కుత్బుల్లాపూర్, మల్కాజ్గిరి, కూకట్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, దాతలు, ప్రజాప్రతినిధులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నాలాపై కబ్జా.. అధికారుల మౌనమేనా..

**అమీన్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నవ్యనగర్ కాలనీలో నాలా మూసివేతపై స్థానికుల ఆందోళన**

అమీన్‌పూర్, జూలై 6 (తెలుగు జ్యోతి):

రిపోర్టర్ మన్నే ప్రసాద్





అమీన్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నవ్యనగర్ కాలనీలో ప్రభుత్వ నాలాను మట్టి, రాళ్లతో పూడ్చి నిర్మాణ పనులు జరుగుతున్నాయంటూ స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్లతో నాలాలో మట్టి పోసి నీటి ప్రవాహానికి అడ్డంకులు సృష్టిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. స్థానికుల కథనం ప్రకారం, ఒక ప్లాట్ యజమాని అపార్ట్మెంట్ నిర్మాణం కోసం ప్రభుత్వ నాలాను పూడ్చివేస్తున్నారని, దీంతో వర్షపు నీరు వెళ్లే సహజ మార్గం పూర్తిగా దెబ్బతింటోందని చెబుతున్నారు. ఇప్పటికే నిర్మాణ సామగ్రి, మట్టి, రాళ్లతో నాలా మూసివేతకు సంబంధించిన దృశ్యాలు స్థానికులను కలవరపెడుతున్నాయి. వర్షాకాలం ప్రారంభమవుతోంది... ప్రమాద ఘంటికలు మోగుతున్నాయా. కొద్ది రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నాలాలు మూసివేయడం వల్ల వర్షపు నీరు వెళ్లే మార్గం లేక చుట్టుపక్కల కాలనీలు జలమయం అయ్యే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. గతంలో కూడా పలు కాలనీలు వర్షపు నీటిలో మునిగిపోయిన ఘటనలను గుర్తు చేస్తూ, ఇప్పుడు కూడా అదే పరిస్థితి పునరావృతమవుతుందేమోనని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ నాలాను మూసివేయడం ఎంతవరకు సమంజసం.**

ప్రభుత్వ భూములు, నాలాలు, చెరువుల నీటి మార్గాలను ఆక్రమించడం వల్ల ప్రజలకే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని నిపుణులు కూడా సూచిస్తున్న నేపథ్యంలో, ఇలాంటి పనులు జరుగుతున్నాయని స్థానికులు చెబుతుండటం ఆందోళన కలిగిస్తోంది.
అమీన్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారు?

**ప్రజలు ప్రశ్నిస్తున్నారు...**

ప్రభుత్వ నాలాలో నిర్మాణ పనులు జరుగుతున్నాయనే సమాచారం అధికారులకు లేదా.
టౌన్ ప్లానింగ్ విభాగం క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించిందా.

**నాలా పూడ్చివేతకు అనుమతులు ఉన్నాయా.**

వర్షాకాలానికి ముందు ప్రమాదకర ఆక్రమణలను తొలగించే చర్యలు ఎందుకు కనిపించడం లేదు?
సంబంధిత అధికారులు ఈ అంశంపై స్పందిస్తారా.
ప్రజల ఆగ్రహం "ఒక్కరి స్వార్థం కోసం వేలాది మంది ఇబ్బందులు పడాల్సి వస్తుందా? వర్షపు నీటి ప్రవాహానికి అడ్డుగా నాలాలను మూసేస్తే కాలనీలు మునిగిపోవడానికి బాధ్యత ఎవరిది? అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారా లేదా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.
వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్
స్థానికులు అధికారులను కోరుతున్న డిమాండ్లు:
ప్రభుత్వ నాలాపై జరుగుతున్నట్లు చెబుతున్న ఆక్రమణలను వెంటనే పరిశీలించాలి.
వర్షపు నీటి సహజ ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలి.
అనుమతులు లేకుండా ప్రభుత్వ భూములు, నాలాలపై నిర్మాణాలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
అమీన్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని నాలాలు, వర్షపు నీటి మార్గాలను ప్రత్యేకంగా తనిఖీ చేసి ఆక్రమణలు ఉంటే తొలగించాలి.
"నాలాలు కాపాడితేనే కాలనీలు కాపాడబడతాయి"
రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అమీన్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్, టౌన్ ప్లానింగ్ విభాగం, సంబంధిత శాఖలు వెంటనే స్పందించి పరిస్థితిని పరిశీలించాలని, ప్రజల ప్రాణాలు మరియు ఆస్తులకు ముప్పు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు భారత రత్న ప్రకటించాలని డిమాండ్ రాష్ట్ర నాయకులు.





**ఉమ్మడి మెదక్ జిల్లా అట్రాసిటీస్ విజిలెన్స్ కమిషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ డీ ప్రేమానందం.**
**సంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దపురం దుర్గయ్య.**

తెలుగు జ్యోతి న్యూస్ ఆ రోజులై సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో కీలకంగా పనిచేసిన మహా నాయకులు, అట్టడుగు అనగా వర్గాల ఆత్మగౌరవం కోసం సమాన అవకాశాల కోసం జీవితాంతం అలుపెరుగని కృషిచేసిన మహానీయుడు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, ఎక్కువ కాలం పార్లమెంటరీ సభ్యునిగా కొనసాగిన నాయకులు. అనేక మంత్రిత్వ శాఖలు చేపట్టి వాటికి న్యాయం చేశారు. కేంద్ర రక్షణ శాఖ, వ్యవసాయ రంగం బలోపేతంతో పాటు దేశ ప్రగతికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. నేడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నాం. సంగారెడ్డి జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించాం. ఈ కార్యక్రమం డాక్టర్ డి ప్రేమానందం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అట్రాసిటీ కమిషన్ డైరెక్టర్, మరియు పెద్దాపురం దుర్గయ్య ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు వారి ఆధ్వర్యంలో జరిగింది. డాక్టర్ డి ప్రేమానందం మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత దేశ మేటి స్వాతంత్ర సమరయోధులు గా జగ్జీవన్ రామ్ కీర్తి మహోన్నతమైనదని కొనియాడారు. భారత మొట్టమొదటి ప్రధాని నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వం మొదలుకొని స్వాతంత్ర అనంతరం భారత రాజకీయాలలో ఎక్కువ కాలం కేంద్ర మంత్రిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివని అన్నారు. భారత ఉప ప్రధానిగా దేశ చరిత్రలో చెరగని ముద్ర వేశారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ తీసుకొచ్చిన అనేక చట్టాలు, సంస్కరణలు, పాలన విధానం, పరిపాలన దక్షత కు నిదర్శనం అని తెలియజేశారు. సమాజం కోసం ఎంతో కృషిచేసిన సమతా వాది అని కొనియాడారు. సమాజంలో గల అసమానతలు పోయి భారతదేశం అభివృద్ధి చెందాలని కలలు కన్నాడని వారు కొనియాడారు. కుల నిర్మూలన ఈ దేశ అభివృద్ధికి దోహదపడే అంశం అని చాటి చెప్పిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. రిజర్వేషన్ల పరిరక్షకుడుగా జగ్జీవన్ రామ్ ఇచ్చిన స్ఫూర్తి యావద్దేశం అనుసరించ తగినదని అన్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనకు అనేక కమిటీలలో ప్రధాన సభ్యునిగా తన పాత్రను క్రియ శీలంగా నిర్వర్తించాలని తెలియజేశారు. పెద్దాపురం దుర్గయ్య మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడవడానికి జగ్జీవన్ రామ్ పాటుపడినంతగా మరి ఇతర నేత పాటు పడలేదని అన్నారు. భారతీయ సమాజాన్ని స్వాతంత్రం కంటే ముందు స్వాతంత్రం అనంతరం నడిపించడంలో జగ్జీవన్ రామ్ పాత్ర తినలేదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి ప్రేమానందం రాష్ట్ర నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మాజీ డైరెక్టర్, సుభాన్ సింగ్ నాయక్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కే శేఖర్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అసోసియేట్ అధ్యక్షులు, మారుతి, ప్రభుత్వ ఆసుపత్రి ఎస్సీ ఎస్టీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు, శ్రీధర్ మహేంద్ర బిసి సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి, శ్రీకాంత్ దళిత బహుజన జిల్లా కార్యదర్శి, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, తలారి రవీందర్, ప్రశాంత్, తదితరులు పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# డాక్టర్ అవార్డు గ్రహీత ప్రేమానందం కు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలతో సత్కారం.



తెలుగు జ్యోతి న్యూస్ 6 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో డాక్టర్ ప్రేమానందం కు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం బీసీ సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీధర్ మహేంద్ర గారి ఆధ్వర్యంలో జరిగింది. శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ డాక్టర్ ప్రేమానందం కు గౌరవ డాక్టరేట్ అందించిన డాక్టర్ ఆకుల రమేష్ కి మరియు డాక్టర్ చిన్నారెడ్డి గార్లకు, వారి కమిటీ ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. గత మూడు దశాబ్దాలుగా డి ప్రేమానందం చేసిన సామాజిక సేవలను గుర్తించి వారికి గౌరవ డాక్టరేట్ ఇచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. పెద్దాపురం దుర్గయ్య మాట్లాడుతూ డాక్టర్ ప్రేమానందం తెలంగాణ ఉద్యమ సమయంలో, కరోనా సమయంలో, ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్లో చదువుతున్న విద్యార్థిని ,విద్యార్థుల కోసం అనేక ఉద్యమాలు చేపట్టారు అని తెలియజేశారు. సుభాన్ సింగ్ నాయక్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఉపాద్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ డాక్టర్ ప్రేమానందం పేద ప్రజల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం, కుల నిర్మూలన కోసం, సమ సమాజం కోసం, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు వచ్చే సంక్షేమ అభివృద్ధి పథకాల కోసం, ప్రభుత్వ అధికారుల దృష్టికి, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే దిశగా ఉద్యమాలు చేశారు



అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పెద్దాపురం దుర్గయ్య ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు, సుభాన్ సింగ్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు, కే చంద్రశేఖర్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు, శ్రీధర్ మహేంద్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి, శ్రీకాంత్ దళిత బహుజన జిల్లా నాయకులు, రవీందర్ ఉపాధ్యాయ సంఘం నాయకులు, మహేష్ తదితరులు పాల్గొని డాక్టర్ ప్రేమానందం కు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో సత్కరించారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# రూ.65 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన..

**ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలే**
**లక్ష్యం: కొలన్ హన్మంత్ రెడ్డి**

తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్, జూలై 6





కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 273వ డివిజన్ నిజాంపేట్ పరిధిలో ఉన్న కొలన్ నారాయణ రెడ్డి కాలనీలో రూ.65 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాలనీలో సీసీ రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం స్థానికులు హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిధుల ద్వారా రూ.65 లక్షలు మంజూరు చేయించి సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. అనంతరం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని, కాలనీల అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని ప్రాధాన్యంతో చేపడతామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. శంకుస్థాపన అనంతరం కాలనీ వాసులు కొలన్ హన్మంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన కాలనీలోని పలు అంతర్గత రోడ్లు, డ్రైనేజీతో పాటు ఇతర మౌలిక వసతులను పరిశీలించి స్థానికులు సూచించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించి మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, సర్కిల్ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కోట మురళి, బాచుపల్లి అధ్యక్షుడు కొలన్ జీవన్ రెడ్డి, మౌళేశ్వర్ రావు, ఇందిరా కడియాల, అసోసియేషన్ సభ్యులు రమణ రెడ్డి, చిత్ర శ్రీనివాస్ రెడ్డి, జె. నాగిరెడ్డి, కొలన్ మాణిక్ రెడ్డి, కొలన్ వెంకట్ రెడ్డి, నాగేశ్వర్ రావు, సత్యనారాయణ, శ్రీకాంత్ రెడ్డి, వర్మ రాజు, మామిడ్ల శ్రీనివాస్, గిరిధర్, సత్యప్రసాద్, విజయ్, జైపాల్ రెడ్డి, కోటి రెడ్డి, ఉపేందర్, కృష్ణ రెడ్డి, కైలాష్, అంజిరెడ్డి, పి. శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్ తదితరులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణదరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం



**కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు**

తెలుగు జ్యోతి న్యూస్ శ్రీకాకుళం:

శ్రీకాకుళం పార్లమెంట్‌లో జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ -- 7వ రోజు (చివరి రోజు) విజయవంతంజనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, శ్రీకాకుళం నగరంలోని అరుణోదయ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన శ్రీకాకుళం పార్లమెంట్ జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ మరియు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శ్రీకాకుళం పార్లమెంట్ పరిశీలకులు, విశాఖ దక్షిణ శాసనసభ్యులు వంశీకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు 7వ రోజు (చివరి రోజు) విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా దరఖాస్తులు సమర్పించేందుకు విచ్చేసిన ప్రతి ఒక్క జనసైనికుడు, నాయకుడు, వీరమహిళను నాతోపాటు రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ గేదెల చైతన్య , కమిటీ సభ్యులతో కలిసి ఆప్యాయంగా పలకరిస్తూ, వారి వ్యక్తిగత వివరాలు, పార్టీతో ఉన్న అనుబంధం, ఇప్పటివరకు చేసిన సేవలను తెలుసుకొని పరిశీలించాము. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ జెండాను భుజాన వేసుకుని అంకితభావంతో శ్రమించిన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలకు సముచిత గుర్తింపు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ సమాచార సేకరణ కార్యక్రమానికి శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలోని పార్టీ శ్రేణులు విశేష స్పందన కనబరిచారు. ఈరోజు చివరి రోజు కావడంతో భారీ సంఖ్యలో తరలివచ్చిన జనసైనికులు తమ వివరాలను నమోదు చేయించుకోవడం, జనసేన పార్టీపై వారికి ఉన్న విశ్వాసం, నిబద్ధతకు నిదర్శనం. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్క నిర్మాణ సారధికి, నాయకులకు, కార్యకర్తలకు, వీరమహిళలకు నా హృదయపూర్వక అభినందనలు మరియు ధన్యవాదాలు.

## మియాపూర్ మంగళవారం సంతకు అధికారిక అనుమతి..



తెలుగుజ్యోతి, మియాపూర్ జులై 6:

మంగళవారం సంత నిర్వహణకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సి ఎం సి) నుంచి అధికారిక అనుమతి లభించింది. ఈ రోజు నుంచి ప్రతి మంగళవారం సంత అధికారిక అనుమతులతో యథావిధిగా నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి , కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ , సీఎంసీ కమిషనర్ మేడం , సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ మార్కెట్ కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో బోయిని మహేష్ యాదవ్, అడ్వకేట్ కిషోర్ యాదవ్, లక్ష్మణ్, రాధాకృష్ణ యాదవ్, గణేష్ ముదిరాజ్, దేవేందర్ , మార్కెట్ కమిటీ సభ్యులు, వ్యాపారులు, పలువురు ప్రముఖులు మియాపూర్ మార్కెట్ వెజిటేబుల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## తెర్పోల్ ఎదురుగూడెం గ్రామాలకు సర్పంచ్ గా అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసిన సర్పంచ్ సతీష్ ముదిరాజ్.

తెలుగు జ్యోతి న్యూస్ 6 జులై
సంగారెడ్డి ప్రతినిధి.



కొండాపూర్ మండలం తెర్పోల్, ఎదురుగూడెం గ్రామాలకు సర్పంచి అయ్యే అదృష్టాన్ని నాకు కల్పించిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేసిన గ్రామ సర్పంచ్ సతీష్ ముదిరాజ్. నేను కులమత బేధాలు లేకుండా అందరితో కలిసి ఉంటా మతాలు వేరైనా మనుషులు అందరూ ఒకటే అని గర్వంగా చెబుతున్న గ్రామ సర్పంచ్ సతీష్. 15 సంవత్సరాల క్రితం మన గ్రామంలో పీర్ల పండుగ ఘనంగా జరిపించిన మన గ్రామ ప్రజలు, ఈరోజు గ్రామ ప్రజలందరూ కలిసి పీర్ల పండుగ కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్ ముదిరాజ్, ఉప సర్పంచ్ మల్లేశం, 10 ,వార్డ్ మెంబర్ మోహన్ రాజ్, పంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు, ముస్లిం మైనార్టీ సంఘం పెద్దలు, గ్రామ ప్రజలు యువకులు, మహిళలు పాల్గొని పీర్ల పండుగను భక్తిశ్రద్ధలతో సంతోషంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి గ్రామ సర్పంచ్ సతీష్ ముదిరాజ్ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా సమతా సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

**బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ప్రకటించాలి డాక్టర్ సంగమేశ్వర్ డిమాండ్.**

తెలుగు జ్యోతి న్యూస్ 6 జూలై
సంగారెడ్డి ప్రతినిధి.



జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం బాబు జగ్జీవన్ రామ్ సమతా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ కవి ,రచయిత, సమతా సంఘం గౌరవ అధ్యక్షులు డప్పుల రమేష్, సమతా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ భారత దేశ మేటి స్వతంత్ర యోధుడు జగ్జీవన్ రామ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా, భారత ఉప ప్రధానిగా దేశ చరిత్రలో చెరగని ముద్ర వేశారన్నారు. డాక్టర్ సంగమేష్ ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సమాజంలో గల అసమానతలు పోయి భారతదేశం అభివృద్ధి చెందాలని కలలుగన్నాడని కొనియాడారు. స్వాతంత్రం ఉద్యమంలో తదనంతరం పార్లమెంటులో అనేక సూచనలు సలహాలు ఇవ్వడంలో మేటి నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, డాక్టర్ సంగమేశ్వర్ ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు, డప్పుల రమేష్ కవి రచయిత, తెలంగాణ ఉద్యమకారులు, జగ్జీవన్ సమతా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, సమతా సంఘం నాయకులు దళిత బహుజన నాయకులు తదితరులు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ కు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి..

**ఆర్ కృష్ణయ్య, బేరి రామచంద్ర యాదవ్ డిమాండ్..**

తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి జులై 6:

తార్నాక విద్యానగర్ బిసి భవన్ లో జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రియంబర్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్. ఉచిత విద్య ఉచిత వైద్యం, హాస్టల్ సంక్షేమ పథకాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ రేవంత్ రెడ్డి కి డిమాండ్ చేయడం జరిగింది. ఈరోజు కార్యాలయంలో జరిగిన జేఏసీ సమావేశంలో చర్చల్లో పాల్గొంటూ కార్పొరేట్ విద్యాసంస్థలు మెడికల్ కాలేజీలు ఇంజనీరింగ్ కాలేజీలు కుప్పలు తిప్పలుగా వచ్చినందున పేదలకు చదువు కొనడం కష్టంగా మారింది. పేద విద్యార్థులు చదువులు మానేస్తున్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రత్యేకించి ప్రతి సంవత్సరం బడ్జెట్లో పెట్టి విద్యకు అత్యధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది. సోమ వారం రోజు జరిగిన జేఏసీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ వాళ్లతో చర్చించి తొందరలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం చేయాలని అందులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ కూడా తమ సమస్యలను చర్చించాలని కోరడం జరిగింది. అవినీతి లంచగొండితనం పెరిగిపోయి పోలీస్ డిపార్ట్మెంట్ రెవెన్యూ డిపార్ట్మెంట్లు ప్రభుత్వ ఆధీనంలో లేనట్టు నోట్ల కట్టలు బంగారు బిస్కెట్లు వెండి బ్యాంక్ బ్యాలెన్స్ కంట్రోల్ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా బేరి రామచంద్ర యాదవ్ మరియు ఆర్కే సాయన్న ముదిరాజ్ కోరడం జరిగింది. బీసీలకు అన్ని విధాల సంక్షేమ పథకాలు వర్తింపజేస్తూ బడ్జెట్లో మేమెంతోమాకంత50 శాతం నిధులు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. రాజకీయ ఆర్థిక సామాజిక అన్ని విధాల బీసీలకు న్యాయం చేసే వరకు మా పోరాటము ఆపేది లేదని గంటాపథంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ శ్రీపురం హరికృష్ణ చారి, బీసీ జేఏసీ ఉపాధ్యక్షులు నాయి బ్రాహ్మణ శ్రీశైలం, యాదవ్ విద్యార్థి విభాగం కార్యదర్శి గౌరెల్లి అరుణ్ కుమార్ యాదవ్ శేరిలింగంపల్లి నాయి బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి ముత్యపు రవీందర్, మరియు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు నివాళులర్పించిన బిజెపి శ్రేణులు



నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జులై 6

నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ 276వ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి ఆధ్వర్యంలో ప్రగతి నగర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, మహోన్నత దేశభక్తులు, మేధావి డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రగతి నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు నరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. "ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు చెల్లవంటూ" కాశ్మీర్ సంపూర్ణ విలీనం కోసం ప్రాణాలర్పించిన అమరజీవి శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. ఆయన కన్న కలలను నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు ద్వారా నిజం చేసిందని గుర్తుచేశారు. దేశ సమగ్రత, అఖండత కోసం ముఖర్జీ చేసిన త్యాగాలు మరియు ఆయన ఆశయాలు నేటి యువతకు, ప్రతి బిజెపి కార్యకర్తకు నిరంతర స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ దేశ సేవకు, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధ్యక్షులు నరేంద్ర చౌదరి, పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, జిల్లా నాయకులు మందపాటి శ్రీధర్ రెడ్డి, ప్రగతి నగర్ డివిజన్ కార్యదర్శి వేణుమాధవ్, శ్రీమతి శనిగళ్ళ లక్ష్మి ,మహిళా మోర్చా అధ్యక్షురాలు మోక్ష శ్రీ రామ్, సోషల్ మీడియా కన్వీనర్ వెంకట్ నల్లమల ,సీనియర్ నాయకులు సిరికొండ శ్రీనివాస్ ,రామ్ రెడ్డి ,మైనార్టీ మోర్చా నాయకురాలు భారతీయ జైన్ యువ నాయకులు పవన్ దొడ్డ, రామరాజు, మహిళ నాయకులు రూపాలి, ఉమామహేశ్వరి ,రాధిక, విమల, కార్యవర్గ సభ్యులు శుభధీర్ తదితరులు పాల్గొన్నారు

## హృదయపూర్వక శుభాకాంక్షలు శ్రీను గారికి! ??

తెలుగు జ్యోతి జూలై 06 ఉస్మానియ

యూనివర్సిటి ;తెలంగాణ హృదయంగా పేరుగాంచిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని చరిత్ర విభాగంలో జీ=ఖీ అర్హత సాధించి, అదే విశ్వవిద్యాలయంలో ౖాష్ట్ర.ఐ. విజయవంతంగా పూర్తి చేసిన మీ ఈ అద్భుత విజయానికి మా హృదయపూర్వక అభినందనలు. మీ కృషి, పట్టుదల, అంకితభావం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. మీరు విద్యా రంగంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. మరొక్కసారి హృదయపూర్వక శుభాకాంక్షలు! ??



**ఇట్లు,**
**మీ స్నేహితులు**
**రమేష్ రాజా వరధన్ రెడ్డి**



# సర్ ప్రక్రియను గడువులోపు పారదర్శకంగా పూర్తి చేయాలి

**తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి**

**శేరిలింగంపల్లి జోనల్ సమావేశ మందిరంలో వీడియో సమావేశం**

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి, జూలై 6:





ఓటరు జాబితా ప్రత్యేక సారాంశ సవరణ కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోగా, ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం 7 గంటలకు నిర్వహించిన వీడియో సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక సారాంశ సవరణ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని జోనల్ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్, ఎన్నికల నమోదు అధికారి నారాయణ్ అమిత్, భారత పరిపాలనా సేవ అధికారి, అన్ని డివిజన్ల పర్యవేక్షకులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, కొత్త ఓటర్ల నమోదులు, పేర్ల తొలగింపులు, సవరణలను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త నమోదు, తొలగింపు, సవరణ దరఖాస్తులను నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని, ఓటరు జాబితా తయారీ ప్రక్రియలో పారదర్శకతను పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్, ఎన్నికల నమోదు అధికారి నారాయణ్ అమిత్ మాట్లాడుతూ జోన్ పరిధిలో ప్రత్యేక సారాంశ సవరణ కార్యక్రమం పురోగతిని వివరించారు. కొత్త నమోదు, తొలగింపు, సవరణ దరఖాస్తుల స్వీకరణ, క్షేత్రస్థాయి తనిఖీలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే, నిర్ణీత గడువులోగా సమాచార నవీకరణ పూర్తి చేయడం, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం, ప్రతి దశలో పారదర్శకతను పాటించాలని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్, ఎన్నికల నమోదు అధికారి నారాయణ్ అమిత్, భారత పరిపాలనా సేవ అధికారి, అన్ని డివిజన్ల పర్యవేక్షకులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చర్చల యుద్ధానికి సిద్ధం



లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ చట్టం సవరణ బిల్లు, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన బిల్లును ప్రవేశపెట్టి భంగపడిన అధికార ఎన్‌డీఏ కూటమి ఈసారి మరింత పదునైన వ్యూహంతో ముందుకొస్తోంది. త్వరలో ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కీలక బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకోవాలని మోదీ సర్కార్ కృతనిశ్చయంతోఉంది. అయితే బడ్జెట్ సమావేశాల్లో ఐక్యత చాటి మహిళా రిజర్వేషన్ చట్టసవరణ బిల్లును వీగిపోయేలా చేసినట్లే ఈసారి ఉమ్మడిగా ఎన్‌డీఏ కూటమిని ఎదుర్కోవాలని విపక్షాలు పట్టుదలగా ఉన్నాయి. దీంతో జూలై 20వ తేదీ నుంచి ఆగస్ట్ 13వ తేదీదాకా ఈసారి వర్షాకాల సమావేశాలు వ్యూహప్రతివ్యూహాలతో హోరాహోరీగా సాగనున్నాయి. మొత్తంగా ఈసారి 19 సార్లు ఇరుసభలు సమావేశంకానున్నాయి. బడ్జెట్ సెషన్‌లో మహిళా రిజర్వేషన్ చట్టసవరణ బిల్లును వీగిపోయేలా చేసినప్పటికీ ఇప్పటికీ అధికార, విపక్షల బలాబలాల్లో మార్పులొచ్చాయి. ఇటీవల రాజ్యసభలో ఖాళీ అయిన 27 స్థానాల కోసం జరిగిన ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో గెలిచి ఎన్‌డీఏ తన బలాన్ని పెంచుకుంది. వీళ్లుగాక స్వతంత్రులు, నామినేటెడ్ సభ్యులు, చిన్న పార్టీల మద్దతునూ కూడగడుతోంది. దీంతో రాజ్యసభలో ఎన్‌డీఏ బలం 150కి చేరుకోబోతోంది. ఇది రాజ్యాంగ సవరణ బిల్లుల ఆమోదానికి కావాల్సిన మూడింట రెండొంతుల సంఖ్యాబలం(160)కి సమీపంలో ఉండటం గమనార్హం. పశ్చిమబెంగాల్‌లో ఖాళీగాఉన్న మరో మూడు రాజ్యసభ స్థానాలనూ కైవసం చేసుకోవడం ద్వారా బీజేపీ తన సంఖ్యాబలాన్ని మరింత పెంచుకోనుంది. దీంతోపాటు లోక్‌సభలోనూ బీజేపీ బలం ఎక్కువకానుంది.

**తగ్గిన విపక్షాల బలం**

ఇటీవల వెలువడిన పలు రాష్ట్రాల శాసనసభల ఎన్నికల ఫలితాల తర్వాత విపక్ష పార్టీల సంఖ్యాబలం తగ్గిపోయింది. దీంతో విపక్ష పార్టీల మధ్య ఐక్యత సైతం బలహీనపడింది. తమిళనాడులో ప్రభంజనం సృష్టించిన అధికార పగ్గాలు చేపట్టిన విజయ్ జోసెఫ్‌కు చెందిన తమిళగ వెట్రి కళగం(టీవీకే) పార్టీతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవడం సుతరామూ ఇష్టంలేని మిత్రపక్షం డీఎంకే తన మైత్రిబంధానికి చరమగీతం పాడింది. వీటికితోడు పశ్చిమబెంగాల్‌లో మమత బెనర్జీని షాక్‌కు గురిచేస్తూ 20 మంది టీఎంసీ ఎంపీలు సిటిజెన్స్ పార్టీ ఆఫ్ ఇండియాకి మద్దతు పలికారు. ఈ పార్టీ ఇప్పటికే ఎన్‌డీఏకూ మిత్రపక్షంగా ఉంది. మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రేకు గుడ్‌బై చెప్పి ఆరుగురు శివసేన(యూబీటీ) ఎంపీలు పరోక్షంగా బీజేపీకి మద్దతు పలకడంతో లోక్‌సభ, రాజ్యసభలో ఎన్‌డీఏ మరింత బలం పుంజుకుంది.

ప్రతిష్టాత్మకమైన నీట్ ప్రశ్నాపత్రాలు లీక్ కావడం, సీబీఎస్ఈ పన్నెండో తరగతి విద్యార్థుల డిజిటల్ మూల్యాంకనం తప్పులతడకగా మారడం, అయోధ్యలోని రామమందిరానికి వచ్చిన కోట్ల రూపాయల విరాళాలు, స్వర్ణాభరణాలు చోరీకి గురికావడం, దేశంలో నిత్యావసర సరకుల ధరలు ఆకాశాన్ని తాకడం, పశ్చిమాసియా యుద్ధాగ్ని జ్వాలల భారత్‌లో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ సెగలు పుట్టించడంతో ప్రభుత్వ అంతర్గత, విదేశాంగ విధానం విఫలమైందంటూ విపక్షాలు పార్లమెంట్ వేదికగా పదునైన విమర్శనాస్త్రాలు సంధించనున్నాయి. టీఎంసీ, శివసేన(యూబీటీ) తిరుగుబాటుఎంపీల మద్దతులో లోక్‌సభలో ఎన్‌డీఏ బలం 318 లేదా 319కి పెరిగే వీలుంది. అయినాసరే మూడింట రెండొంతుల(360) బలానికి బీజేపీ 40 స్థానాలను సమకూర్చుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది.

**సభలో ప్రవేశపెట్టబోయే బిల్లులు, నివేదికలు..**

ఢిల్లీలో అధికారిక నివాసంలో కాలిన కరెన్సీ కట్టలు వెలుగుచూసిన ఉదంతంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంతవర్మను పదవి నుంచి తొలగించేందుకు, కేసు దర్యాప్తు కోసం ఏర్పాటైన ముగ్గురు సభ్యుల కమిటీ తన నివేదికను లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. ఇప్పటికే ఈ అంశంలో అధికార, విపక్షాలు ఏకతాటిమీదకొచ్చాయి.

**ఇవీ బిల్లులు..**

1. రాజ్యాంగ(130వ) సవరణ బిల్లు

తీవ్రమైన నేరాలకు పాల్పడి అరెస్టయి ఏకధాటిగా 30 రోజులపాటు జ్యుడీషియల్ కస్టడీలోనే ఉండిపోయిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులను పదవుల నుంచి తొలగించేందుకు ఉద్దేశించిన బిల్లు సభ ముందుకురావొచ్చు. అయితే ఇప్పటికే ఈ బిల్లు సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనలో ఉంది.

2. విదేశీ విరాళాల(నియంత్రణ) సవరణ బిల్లు, 2026

ఈ ఏడాది మార్చి 25వ తేదీన ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

3. వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్ బిల్లు

గత ఏడాది డిసెంబర్‌లో లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ఇప్పటికే సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనలో ఉంది.

4. సెక్యూరిటీస్ మార్కెట్ బిల్లు, 2025

ఈ బిల్లును 2025 డిసెంబర్ 18వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ఇప్పటికే సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనలో ఉంది.

5. కార్పొరేట్ చట్టాల(సవరణ)బిల్లు, 2026

2026 మార్చి 23వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ఇప్పటికే సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనలో ఉంది.

## కేంద్ర కేబినెట్ విస్తరణకు బ్రేక్...

**న్యూఢిల్లీ :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి ముందే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ప్రధాని నరేంద్ర మోదీ చేస్తారని జోరుగా ప్రచారం జరిగింది. మోదీ తన టీమ్‌ను పూర్తిస్థాయిలో మార్చేస్తారని, పనితీరు సరిగ్గా లేని మంత్రులను తొలగించి కొత్త ముఖాలకు, ముఖ్యంగా ఎన్డీయే కూటమి భాగస్వామ్య పక్షాలకు పెద్దపీట వేస్తారని అనుకున్నారు. అయితే, శనివారం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వర్షాకాల సమావేశాల అధికారిక షెడ్యూల్‌ను ప్రకటించడంతో.. ఢిల్లీ పొలిటికల్ సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి. పార్లమెంట్ వేదికగా అత్యంత కీలకమైన సెషన్ నడవబోతున్న తరుణంలో.. ఈ లోపు క్యాబినెట్ విస్తరణ చేపట్టే సాహసం ప్రధాని మోదీ చేయడం లేదని, ఈ మార్పు చేర్పుల ప్రక్రియను ఆయన వ్యూహాత్మకంగా వాయిదా వేశారని క్లారిటీ వచ్చిందికేంద్ర కేబినెట్ మార్పుచేర్పుల వాయిదా వెనుక ఒక పక్కా పొలిటికల్ టైమింగ్ దాగి ఉందని తెలుస్తోంది. జూలై 20 నుండి ప్రారంభం కానున్న సమావేశాల ముందుకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన, వివాదాస్పదమైన రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకురాబోతోంది. ముఖ్యంగా పీఎం, సీఎంల ఆటోమేటిక్ డిస్క్వాలిఫికేషన్‌కు సంబంధించిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు పై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ జూలై 17న తన నివేదికను సమర్పించనుంది. దీనితో పాటు వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ బిల్లుపై కూడా ఉభయ సభల్లో వాడివేడి చర్చలు జరగనున్నాయి. ఇలాంటి అత్యంత సంక్లిష్టమైన చట్టాలు పాస్ కావాల్సిన సమయంలో క్యాబినెట్‌ను కదిలిస్తే.. ప్రయారిటీ మారిపోతుందని అనుకుంటున్నారు. పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాత, ఆగస్టు చివరి వారంలో లేదా సెప్టెంబర్ మొదటి వారంలో ఈ మెగా క్యాబినెట్ విస్తరణ , బిజెపి సంస్థాగత మార్పులు ఏకకాలంలో జరిగే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు కూడా క్యాబినెట్ విస్తరణపై మరింత పకడ్బందీగా కసరత్తు చేయాల్సిన అవసరాన్ని ప్రధానికి గుర్తుచేశాయి జూన్ చివరి వారంలో ప్రధాని మోదీ.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అవ్వడం, ఆ తర్వాత వివిధ శాఖల కార్యదర్శులతో వికసిత్ భారత్ రోడ్‌మ్యాప్‌పై సుదీర్ఘ సమీక్షలు నిర్వహించడం వెనుక.. ఏ ఏ మంత్రుల పనితీరు ఎలా ఉందో స్వయంగా నివేదికలు తెప్పించుకోవడానికేనని స్పష్టమవుతోంది. కూటమి ప్రభుత్వ మనుగడ, రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సమీకరణాలను బ్యాలెన్స్ చేయాల్సి ఉన్నందున.. తొందరపడి నిర్ణయాలు తీసుకోవడం కంటే, పూర్తి స్థాయి నివేదికలతో సెప్టెంబర్‌లో రంగంలోకి దిగడమే ఉత్తమమని ప్రధాని డిసైడ్ అయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర మంత్రివర్గ మార్పులపై వెనక్కి తగ్గలేదు, కేవలం సమయాన్ని మాత్రమే మార్చారు. వర్షాకాల సమావేశాల రూపంలో విపక్షాల నుండి రాబోయే పొలిటికల్ తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొని, తమకు కావలసిన కీలక బిల్లులను పార్లమెంట్‌లో గట్టెక్కించుకోవడమే ప్రస్తుతానికి మోదీ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత. ఆ తర్వాతే.. సెప్టెంబర్ వేదికగా 'టీం మోదీ' లోకి సరికొత్త భారీ మార్పులు, భారీ చేర్పులు ఉండబోతున్నాయనేది ఢిల్లీ వర్గాల అంచనా.

## ఆమీర్ మూడో పెళ్లి:

## అంబానీ కుటుంబానికి తృటిలో తప్పిన ప్రమాదం

ప్రముఖ పారిశ్రామిక వేత్త, రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ కుటుంబానికి తృటిలో భారీ ప్రమాదం తప్పింది. ముంబైలోని బాంద్రా ప్రాంతంలో కుండపోత వర్షాలు, బలమైన గాలుల మధ్య అంబానీ భద్రతా కాన్వాయ్ ముందు ఒక చెట్టు కూలిపోవడంతో, కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో ట్రాఫిక్‌లో కొద్దిసేపు ఆగిపోవాల్సి వచ్చింది. అంబానీ కుటుంబం బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ మూడో వివాహ వేడుకకు వెళ్లుండగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. అంబానీ కుటుంబానికి ఖరీదైన కార్లంటే ఎంత ఇష్టమో అందరికీ తెలిసిందే. అనేక విలాసవంతమైన, సౌకర్య వంతమైన కార్లు వారి సొంతం. పలు భద్రతా ఫీచర్లతో కూడిన లగ్జరీ అంబానీ కాన్వాయ్ సాఫీగా సాగేందుకు గాను , వారి వ్యక్తిగత భద్రతా వాహనాలు ట్రాఫిక్‌ను తాత్కాలికంగా నిలిపివేయడం కూడా గతంలో చూశాం. అయితే తాజాగా ముంబైలో భారీ వర్షాలకు, దేశంలోనే అత్యంత సంపన్న కుటుంబానికి కూడా ఇక్కట్లు తప్పలేదు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో 'ఎశ్రీఅఎఎఖఎష్టఅఅ' షేర్ చేశారు. దీని ప్రకారం అంబానీ కాన్వాయ్ రోడ్డు మధ్యలో ఆగిపోవడం కనిపిస్తుంది. ముందు వరుసలో రేంజ్ రోవర్ (ఞఅస్త్రవ =శీజవతీ) ఉండగా, దాని వెనుక మెర్సిడెస్-బెంజ్ ఎస్-క్లాస్ (వీవతీఛవఎవం-దీవఅఓ నా-జశ్రీఖంం) ఉంది.

## హైటెక్ సిటీలో హైదరాబాద్ చాయ్ అడ్డా కేఫ్ ప్రారంభం..




తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి జులై 6:

హైటెక్ సిటీ గౌర ఫౌంటైన్ బిల్డింగ్ లో హైదరాబాద్ చాయ్ అడ్డా కేఫ్ ను ప్రముఖ వ్యాపార, సినిమా ప్రముఖులు ముఖ్య అతిథులు గా విచ్చేసి ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. హైదరాబాద్ చాయ్ అడ్డా కేఫ్ యాజమాన్యం కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళామందిర్, కె ఎల్ ఎమ్ ఫ్యాషన్ మేనేజింగ్ డైరెక్టర్ కళ్యాణ్, టాలీవుడ్ డైరెక్టర్, ప్రొడ్యూసర్, మధుర ఆడియో ఫౌండర్ మధుర శ్రీధర్ రెడ్డి, నటి అనల సుస్మిత, నటుడు అభినవ్ సర్దార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైటెక్ సిటీలో చాయ్ ప్రియులను అలరించేలా నాణ్యతతో కూడిన చాయ్ ను కస్టమర్ ల కి అందించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## శేరిలింగంపల్లి జోన్‌లో అభివృద్ధి పనుల పురోగతిపై జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ క్షేత్రస్థాయి పరిశీలన





తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి:

శేరిలింగంపల్లి జోన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, ఐఏఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నార్సింగి సర్కిల్-45 పరిధిలోని పలు కీలక ప్రాజెక్టులను సందర్శించి సంబంధిత అధికారులతో పనుల స్థితిగతులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆల్కాపూర్ పార్క్-2, సర్దార్ పటేల్ పార్క్, గోల్డెన్ మైల్ రోడ్ జంక్షన్, నేక్నంపూర్ చిన్న చెరువు సరస్సు పునరుజ్జీవన ప్రతిపాదన, వ్యాయే (ఎఖజు) జంక్షన్ ప్రాంతాలను సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించిన అనంతరం, నిర్దేశించిన గడువులోగా అన్ని పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా అత్యున్నత ప్రమాణాలతో పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు అందించడంలో ఈ అభివృద్ధి పనులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్న జోనల్ కమిషనర్, పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## తూర్పు జగ్గారెడ్డి ,తూర్పు జయ రెడ్డి గార్ల జన్మదినోత్సవం సంగారెడ్డి ఐ బి ఆవరణలో నిర్వహించబడును.

**జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడును మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్.**

తెలుగు జ్యోతి న్యూస్ 6 జులై
సంగారెడ్డి ప్రతినిధి.





సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో తేదీ,బి 07 07 2026. మంగళవారం నాడు మన ప్రియతమ నాయకులు శ్రీ జగ్గారెడ్డి మరియు వారి కుమార్తె ,శ్రీమతి జయ రెడ్డి, జన్మదినోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి విచ్చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియవలసిందిగా కోరుతున్నాం అని సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి వనిత కూన సంతోష్, సంగారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిరణ్ గౌడ్ లు తెలియజేశారు. స్థలం సంగారెడ్డి ఐబి గెస్ట్ హౌస్ ఆవరణలో ఉదయం 10.00. గంటలకు నిర్వహించబడును అన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మరియు అభిమానులు శ్రేయోభిలాషులు, అధిక సంఖ్యలో . కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# అంచనాకొచ్చారు... ఆలోచన మార్చారు

-మొదటిపేజీ తరువాయి

పెంచుతున్నారు. ఇంకొంతమంది తీసివేస్తున్నారు. ప్రధానంగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, అనుబంధ ఎమర్జింగ్ బ్రాంచీల్లోనూ ఈ తేడా కన్పిస్తోంది. సివిల్, మెకానికల్, ఈఈఈ విద్యార్థుల్లో వేగం నిలకడగానే ఉంది. ఇవే బ్రాంచీలు కావాలని ఎంపిక చేసుకున్న విద్యార్థులు మార్పులకు ఇష్టపడటం లేదు. మెరుగైన కాలేజీ వైపే వాళ్లు చూస్తున్నారు. తొలి దశ కౌన్సెలింగ్‌కు రాష్ట్రవ్యాప్తంగా 89,785 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మొత్తంగా 55,14,891 ఆప్షన్లు అందాయి. సాంకేతిక విద్యామండలి ఈ నెల 4న మాక్ సీట్ల కేటాయింపు వెల్లడించింది. 175 కాలేజీల్లో 88,053 సీట్లు అందుబాటులో ఉంటే, 79,313 సీట్లను మాక్ ద్వారా కేటాయించారు. ఇంకా 8740 సీట్లు మిగిలిపోయాయి. అయితే ఎక్కువ మంది కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కోర్సులకే ఆప్షన్లు ఇచ్చారు. సీఎస్ఈ అనుబంధ ఎమర్జింగ్ కోర్సుల్లో 62,509 సీట్లు ఉంటే, 58,052 సీట్లు భర్తీ అయ్యాయి. వీటిలో 4,457 సీట్లు మిగిలిపోయాయి. ఇప్పుడీ సీట్లు ఎక్కడ మిగిలిపోయే అవకాశం ఉందనే దానిపై ఇతర బ్రాంచీల్లో సీట్లు వచ్చిన విద్యార్థులు దృష్టి పెట్టారు. తమకన్నా పెద్ద ర్యాంకు వచ్చినా మంచి కాలేజీలో సీటు కోల్పోయిన విద్యార్థులు కాలేజీలు, బ్రాంచీల ఆప్షన్లు మార్చుకుంటున్నారు. ఇదే క్రమంలో 50 వేలపైన ర్యాంకు వచ్చినా అవగాహన లేకుండా 5 వేల లోపు కటాఫ్ ఉన్న కాలేజీలకు ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో ఇష్టం లేని బ్రాంచీల్లో సాధారణ కాలేజీల్లో సీట్లు వచ్చాయి. మాక్ తర్వాత వాళ్లు కూడా వాస్తవ పరిస్థితికి అనుగుణంగా ఆప్షన్లు మార్చుకుంటున్నారు.



**కాలేజీనా? బ్రాంచ్‌నా?**

మాక్ సీట్ల కేటాయింపు తర్వాత విద్యార్థులు పలు అంశాలపై అధ్యయనం మొదలు పెట్టారు. నిపుణులు, అధ్యాపకులు, కౌన్సెలింగ్ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. వెబ్‌సైట్ ద్వారా శోధిస్తున్నారు. దీంతో మంచి కాలేజీలో సీటు వస్తే బ్రాంచీకి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ఫలానా కాలేజీల్లో సీఎస్ఈ రాదని తెలిసినప్పటికీ, తర్వాత శ్రేణిలో ఈసీఈ లేదా సివిల్ బ్రాంచీలను ఎంచుకుంటున్నారు. ఇలా మారిన ఆప్షన్లు దాదాపు 3.2 లక్షల వరకూ ఉన్నాయి. ఈసీఈ బ్రాంచీ చేయాలనుకుని, ర్యాంకు ప్రకారం సరైన ఆప్షన్ ఇవ్వని విద్యార్థులు 1.2 లక్షల మంది వరకూ ఉన్నారు. ఇలాంటి వాళ్లంతా ఇప్పుడు బ్రాంచీ ప్రాధాన్యతగా ఆప్షన్లు మార్చుకుంటున్నారు. మొత్తం మీద ఈ నెల 10న వెల్లడయ్యే అసలు కౌన్సెలింగ్ సీట్ల కోసం భారీగా కసరత్తు చేస్తున్నారు.

# ఎవరిది నిజం... తెలంగాణ అప్పుల ఎంత

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పుల లెక్కలపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ యుద్ధం ముదిరింది. ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆరోపిస్తుంటే, మరోవైపు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమే రికార్డు స్థాయిలో అప్పులు చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తోందని బీఆర్ఎస్ ఎదురుదాడికి దిగుతోంది. అసలు రాష్ట్ర అప్పులు రూ.1.86 లక్షల కోట్లా? లేక రూ.8.21 లక్షల కోట్లా? అనే గందరగోళం ప్రజల్లో నెలకొంది. ఇరు పార్టీలు సాక్ష్యాధారాలు, ఆర్బీఐ లెక్కలను తెరపైకి తెస్తూ తామే కరెక్ట్ అని వాదిస్తున్నాయి.మాజీ ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ఆర్బీఐ గణాంకాలను, స్వయంగా ముఖ్యమంత్రి అసెంబ్లీలో చేసిన ప్రకటనలను ఉటంకిస్తూ కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన వాదన ప్రకారం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు భారీగా అప్పులు చేసింది. మంత్రి జూపల్లి కృష్ణారావు వాట్సాప్ లేఖ ప్రకారం ఈ అప్పు రూ.1,77,058 కోట్లు కాగా, 2026 జూన్ 30 నాటికి ఆర్బీఐ అధికారిక లెక్కల ప్రకారం అది రూ.1,86,067 కోట్లకు చేరింది. వివిధ మార్గాల ద్వారా ఈ ప్రభుత్వం మొత్తంగా రూ.4.5 లక్షల కోట్ల వరకు అప్పులు చేసిందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో నేరుగా తీసుకున్న రుణాలు, ప్రభుత్వ గ్యారెంటీతో పొందిన కార్పొరేషన్ రుణాలు కలిపి మొత్తం రూ.4.17 లక్షల కోట్లు మాత్రమేనని అసెంబ్లీ వేదికగా తాము నిరూపించామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. 2026 మార్చి 18న అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఎఫ్ఆర్‌బీఎం, ఇతర అన్ని రకాల రుణాలు కలిపి రాష్ట్ర అప్పులు రూ.3,47,294 కోట్లుగా ప్రకటించారని, మరి ఇప్పుడు డిప్యూటీ సీఎం ఏకంగా రూ.8.21 లక్షల కోట్లు అని ఏ విధంగా చెప్తారని హరీశ్‌రావు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు సందర్భాన్ని బట్టి అబద్ధపు లెక్కలు మారుస్తున్నారని ఆయన విమర్శించారు.మరోవైపు డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బీఆర్ఎస్ ఆరోపణలను పూర్తిగా తిప్పికొట్టారు. గత ప్రభుత్వం అబద్ధాల పునాదులపై నడిచిందని, సోషల్ మీడియా వేదికగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. 2014 నుంచి 2023 వరకు కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం వివిధ బ్యాంకులు, సంస్థలు, కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన రుణాలు, చెల్లించాల్సిన బకాయిలు అన్ని కలిపి రాష్ట్రంపై ఏకంగా రూ.8,21,651 కోట్ల భారీ భారాన్ని మోపిందిని చెప్పారు. గత ప్రభుత్వం దాదాపు 10 శాతం వరకు అధిక వడ్డీకి అడ్డగోలుగా రుణాలు తెచ్చిందని భట్టి విక్రమార్క ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక రూ.34 వేల కోట్లుగా ఉన్న వార్షిక వడ్డీ భారాన్ని ప్రణాళికాబద్ధంగా రూ.11 వేల కోట్లకు తగ్గించామని, ఇప్పటికే రూ.2.08 లక్షల కోట్ల పాత అప్పుల బకాయిలను చెల్లించామని వెల్లడించారు. ఇరుపక్షాల వాదనలను పరిశీలిస్తే, లెక్కల వైరుధ్యం ఎక్కడ వస్తోందో స్పష్టమవుతుంది. బీఆర్ఎస్ కేవలం బడ్జెట్ పరిధిలోని అప్పులు, ఎఫ్ఆర్‌బీఎం పరిమితులను మాత్రమే ప్రామాణికంగా చూపిస్తోంది. అందుకే వారి లెక్క రూ.3.47 లక్షల కోట్ల నుంచి రూ.4.17 లక్షల కోట్ల మధ్య ఉంటోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం బడ్జెటేతర రుణాలు, అంటే



కాళేశ్వరం, మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టుల కోసం వివిధ కార్పొరేషన్ల పేరిట తెచ్చిన అప్పులు, సివిల్ సప్లైస్ బకాయిలు, పవర్ డిస్కామ్‌ల నష్టాలు, ఇతర పెండింగ్ బిల్లులన్నింటినీ కలిపి సుమారు రూ.8.21 లక్షల కోట్లుగా లెక్కిస్తోంది. సాంకేతికంగా ఆర్బీఐ నిబంధనల ప్రకారం నేరుగా రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో ఉన్న అప్పుల విషయంలో బీఆర్ఎస్ చూపిస్తున్న రూ.1.86 లక్షల కోట్ల తాజా అప్పుల గణాంకాలు, గత అంచనాలు వాస్తవమే అయినప్పటికీ.. కార్పొరేషన్ల గ్యారెంటీల ద్వారా రాష్ట్రంపై పడిన పరోక్ష అప్పుల భారాన్ని పరిగణనలోకి తీసుకుంటే కాంగ్రెస్ చెబుతున్న రూ.8.21 లక్షల కోట్ల సంఖ్య కూడా వాస్తవ ఆర్థిక భారాన్ని ప్రతిబింబిస్తోంది.

**2014 జూన్ 2న రూ.72,658 కోట్ల అప్పు**

మొదటగా, 2014 జూన్ 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పుడు, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం జనాభా ప్రాతిపదికన తెలంగాణ వాటాగా వచ్చిన ప్రారంభ అప్పు రూ.72,658 కోట్లు. అప్పట్లో తెలంగాణ మిగులు బడ్జెట్ కలిగిన రాష్ట్రంగా పటిష్టమైన ఆర్థిక స్థితితో ప్రస్థానాన్ని ప్రారంభించింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేళ్ల పాలన ముగిసి, డిసెంబర్ 2023లో వారు దిగిపోయే నాటికి రాష్ట్ర అప్పులు ఊహించని స్థాయికి చేరాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన అధికారిక శ్వేతపత్రం ప్రకారం.. బడ్జెట్ రుణాలు, ప్రభుత్వ గ్యారెంటీలతో కార్పొరేషన్లు కాళేశ్వరం, పవర్ ఫైనాన్స్ వంటివి తెచ్చిన బడ్జెటేతర రుణాలు అన్నీ కలిపి మొత్తం అప్పు రూ.6,71,757 కోట్లకు చేరింది.ఇక గత రెండున్నరేళ్లుగా అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత అప్పు చేసిందనే దానిపై ఇరు పార్టీల మధ్య పెద్ద యుద్ధమే నడుస్తోంది. మార్చి 2026 బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సర్వే 2026 నివేదిక ప్రకారం.. డిసెంబర్ 2025 నాటికి తెలంగాణ రాష్ట్రం , దాని అనుబంధ సంస్థల మొత్తం అప్పుల భారం రూ.8 లక్షల కోట్లకు చేరింది. అంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన రెండేళ్ల కాలంలో రాష్ట్రం , దాని కార్పొరేషన్ల ద్వారా సుమారు రూ.3,19,179 కోట్ల కొత్త రుణాలను సేకరించారు.

**పాత అప్పులు తీర్చామంటున్న కాంగ్రెస్**

ఇక్కడే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ముఖ్యమైన ఆర్థిక పద్దును తెరపైకి తెస్తోంది. తాము తెచ్చిన రూ.3.19 లక్షల కోట్ల రుణాలలో సింహభాగం సొమ్మును పాత అప్పులు తీర్చడానికే ఉపయోగించామని ప్రభుత్వం చెబుతోంది. గడిచిన రెండేళ్లలో పాత అప్పుల అసలు, వడ్డీల రూపంలో ఏకంగా రూ.3,04,202 కోట్లను తిరిగి చెల్లించినట్లు అధికారిక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇందులో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గతంలో తెచ్చిన రూ.44,000 కోట్ల రుణాల క్లియరెన్స్ కూడా ఉంది.తెలంగాణ రాష్ట్రంపై నేడు ఉన్న సర్వసమ్మతమైన, అధికారికమైన మొత్తం అప్పుల భారం రూ.8 లక్షల కోట్లు. రాజకీయ నేతలు కేవలం పబ్లిక్ డెట్ ప్రస్తుతం సుమారు రూ.5.03 లక్షల కోట్లు మాత్రమే చూపిస్తున్నారు. కానీ కార్పొరేషన్ల గ్యారెంటీ అప్పులను కూడా కలిపితేనే అసలైన రూ.8 లక్షల కోట్ల నిజం బయటపడుతుంది. గత ప్రభుత్వం భారీ ప్రాజెక్టుల కోసం అప్పులు చేస్తే.. ప్రస్తుత ప్రభుత్వం ఆ పాత అప్పుల రీస్ట్రక్చరింగ్ , వడ్డీలు కట్టడానికే మళ్లీ కొత్త అప్పులు చేయాల్సి వస్తోందని, ఈ చక్రబంధం నుండి తెలంగాణ ఆర్థిక వ్యవస్థ తేరుకోవడానికి మరికొన్నేళ్లు పడుతుందని భావిస్తున్నారు.ఎవరు కరెక్ట్ అన్నది వారు ఏ అప్పులను ప్రామాణికంగా తీసుకుంటున్నారనే దానిపైనే ఆధారపడి ఉంది. ఏదేమైనా, ఈ లెక్కల లడాయి తేలాలంటే ఇరుపక్షాలు సవాళ్లకు పరిమితం కాకుండా, ఒకే వేదికపై శ్వేతపత్రాలతో బహిరంగ చర్చకు రావలసి ఉంది.

## రకింగ్ కొత్త వ్యాయమం

**హైదరాబాద్ :** ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజూ వాకింగ్ చేసే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అయితే ఇటీవల ఫిట్‌నెస్ ప్రపంచంలో 'రకింగ్ ' అనే కొత్త వ్యాయామ విధానం ట్రెండ్ అవుతోంది. సైనికులు ఎన్నో ఏళ్లుగా అనుసరిస్తున్న ఈ పద్ధతి ఇప్పుడు సాధారణ ప్రజల్లోనూ ప్రాచుర్యం పొందుతోంది. ఈ పద్ధతి పాటించడం వల్ల సాధారణ వాకింగ్ కంటే ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఫిట్‌నెస్ నిపుణులు చెబుతున్నారు. అసలేంటీ రకింగ్? దీనిని ఎలా చేయాలి?రకింగ్ అనేది వీపుపై బరువున్న బ్యాక్‌ప్యాక్ ధరించి నడిచే వ్యాయామం. ఇందులో శరీర సామర్థ్యానికి తగ్గట్టుగా బ్యాగ్‌లో బరువు పెట్టుకుని నిర్ణీత దూరం లేదా సమయం పాటు నడుస్తారు. ఇది కార్డియో వ్యాయామంతో పాటు కండరాలపై కూడా ప్రభావం చూపే ఫుల్ బాడీ వర్కౌట్‌గా పరిగణిస్తారు. సాధారణ వాకింగ్‌లో శరీర బరువును మాత్రమే మోస్తూ నడుస్తాం. కానీ రకింగ్‌లో అదనపు బరువును మోయాల్సి ఉండటంతో కాళు ,, నడుము, వీపు, భుజాలు, పొత్తికడుపు కండరాలు మరింతగా పనిచేస్తాయి. దీనివల్ల శరీరం ఎక్కువ శక్తిని వినియోగించి ఎక్కువ క్యాలరీలను ఖర్చు చేస్తుంది. అందుకే తక్కువ సమయంలోనే మంచి ఫిట్‌నెస్ ఫలితాలు కనిపించే అవకాశం ఉంటుంది.రకింగ్ వల్ల గుండె వేగం క్రమంగా పెరిగి రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.

## పర్యాటక ప్రాంతంగా దుర్గం చెరువు

-మొదటిపేజీ తరువాయి

నియమించాలని చెప్పారు. గుర్రంగూడ ఎకో పార్క్ తరహాలో నగరంలో మరిన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**ట్రాఫిక్ మళ్లించి పర్యాటకులకు అవకాశం కల్పించాలి**

హైదారాబాద్? నగరంలో పురానాపూల్ వంటి వారసత్వ సంపదగా నిలిచిన బ్రిడ్జిలను అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని, అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. అభివృద్ధి చేసిన తర్వాత అవసరమైతే ట్రాఫిక్‌ను మరో మార్గం నుంచి మళ్లించి పర్యాటకులకు అవకాశం కల్పించాలని సూచించారు.

**ఆలయ కమిటీ ఏర్పాటు చేయాలి**

డిసెంబరులో నిర్వహించే గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్‌కు ఏర్పాట్లు ప్రారంభించాలన్న సీఎం వివిధ శాఖ మధ్య సమన్వయం కోసం కమిటీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. టూరిజం హబ్ డెవలప్మెంట్ పథకం కింద వికారాబాద్‌ను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. వికారాబాద్‌లో వీరభద్రస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలన్న సీఎం యాదాద్రి తరహాలో ఆలయ కమిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమావేశంలో సీఎం సలహాదారు కె.రామకృష్ణా రావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్?, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్?తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ధరణి అక్రమాలపై సీఐడీ!

-మొదటిపేజీ తరువాయి

సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఇప్పటికే ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉండగా, ఐఏఎస్, ఐపీఎస్, ఇతర అధికారులతో నియమించిన ప్రత్యేక కమిటీ నివేదిక 15 రోజుల్లో ప్రభుత్వానికి అందనుంది. ఈ రెండు నివేదికలను అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చించిన అనంతరం సీఐడీ లేదా సిట్ దర్యాప్తునకు ఆదేశించే అవకాశమున్నట్టు ప్రభుత్వ వర్గాల సమాచారం. ధరణి పోర్టల్ వేదికగా వేల ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయని, ఈ అక్రమ లావాదేవీల వెనుక అప్పటి ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులున్నారని కాంగ్రెస్ పార్టీ ఎప్పటి నుంచో ఆరోపిస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, వరంగల్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల్లో భూములు అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లు చేశారని ఆ పార్టీ నేతలు ఆది నుంచి అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పైలట్ ప్రాతిపదికన సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో జరిగిన భూలావాదేవీలపై ప్రభుత్వం ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించింది. కేరళకు చెందిన ప్రభుత్వ రంగ సంస్థ కేరళ సెక్యూరిటీ ఆడిట్ అండ్ అష్యూరెన్స్ సెంటర్ (కేఎస్ఏఏసీ) ఆడిటింగ్ జరిపింది. ఈ రెండు జిల్లాలతో పాటు రంగారెడ్డి, వరంగల్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో జరిగిన భూలావాదేవీలపైనా ఫోరెన్సిక్ ఆడిటింగ్ నిర్వహించారు.

2020 అక్టోబర్ నుంచి 2024 డిసెంబర్ వరకు జరిగిన మొత్తం 8 లక్షల లావాదేవీలను పరిశీలించగా దాదాపు 22 వేల అనుమానాస్పద లావాదేవీలు నమోదైనట్టు గుర్తించారు. కింది స్థాయి అధికారుల నివేదికలు, ఉత్తర ప్రత్యుత్తరాలతో సంబంధం లేకుండా నేరుగా భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) కార్యాలయంతో పాటు అంతకంటే ఉన్నత స్థాయిలో ఉండే అధికారుల లాగిన్‌ల ద్వారా ఈ అనుమానాస్పద లావాదేవీలు జరిగాయని వెల్లడయ్యింది. సీసీఎల్ఏలోని కొందరు సిబ్బంది, అధికారుల ప్రమేయంతోనే మెజార్టీ లావాదేవీలు జరిగాయని, కొన్నిసార్లు తెల్లవారుజాము సమయాల్లో కూడా ధరణి పోర్టల్‌లోకి అధికారిక లాగిన్ ద్వారా వెళ్లి భూ హక్కులు రికార్డులు మార్చారని తేలింది. ముఖ్యంగా అసైన్డ్ భూముల విషయంలో ఎక్కువ అక్రమాలు జరిగాయని, మొత్తం 10 వేలకు పైగా ఎకరాల్లో ఈ లావాదేవీలు జరిగాయని బహిర్గతమయ్యింది. అయితే ఇందుకు ఎవరు బాధ్యులన్నది మాత్రం ఫోరెన్సిక్ ఆడిట్‌లో స్పష్టంగా వెల్లడి కాలేదు.

**బాధ్యుల గుర్తింపునకు ప్రత్యేక కమిటీ**

ఈ క్రమంలో అక్రమ లావాదేవీలకు బాధ్యులెవరన్నది గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించింది. సీసీఎల్ఏ, సైబర్‌క్రైమ్, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల అధికారులతో పాటు కొన్ని జిల్లాల కలెక్టర్లు కూడా కమిటీలో ఉన్నారు. ఈ కమిటీ ఆయా లావాదేవీలను క్షుణ్ణంగా పరిశీలించి బాధ్యులెవరన్నది తేల్చనుంది. అక్రమ లావాదేవీల బాధ్యులను గుర్తించడంతో పాటు భవిష్యత్తులో భూభారతి పోర్టల్‌లో ఇలాంటి తతంగాలు జరగకుండా ఏం చేయాలన్న దానిపై ఈ ప్రత్యేక కమిటీ నివేదిక ఇవ్వనుంది. 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించగా.. ప్రస్తుతం ఈ కమిటీ అన్ని రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలిస్తోంది. ఈ పరిశీలన అనంతరం ప్రభుత్వానికి ఇచ్చే నివేదికతో పాటు ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక ఆధారంగా మరింత లోతుగా దర్యాప్తు జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

## ఎట్టకేలకు ఆల్మట్టికి వరద



-మొదటిపేజీ తరువాయి

క్యూసెక్కుల నీటిని దిగువన విడుదల చేశారు. ప్రస్తుతం జలాశయంలో 21.18 టీఎంసీలే నిల్వలే ఉన్నాయి. కృష్ణమ్మ జన్మస్థానమైన మహాబలేశ్వర్(మహారాష్ట్ర)లోని పశ్చిమ కనుమల నుంచి ఆల్మట్టి ప్రాజెక్టు వరకు మధ్యలో ఉన్న 518 కి.మీ.ల పరీవాహక ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురిస్తేనే ఆల్మట్టి జలాశయం నిండుతుంది. వర్షాలు లేక ఇప్పటికే జూన్ తీవ్ర నిరాశ కల్పించగా, జూలై, ఆగస్టు నెలల్లో భారీ వర్షాలు కురిస్తే ఎగువన కర్ణాటకలోకి ఆల్మట్టితోపాటు నారాయణపూర్, తుంగభద్ర జలాశయాలు నిండి దిగువన ఉన్న శ్రీశైలం జలాశయానికి వరద వస్తుంది.

**ఆయా జలాశయాల్లో ఇలా...**

ఆల్మట్టికి దిగువన ఉన్న నారాయణపూర్ ప్రాజెక్టుకు గతేడాది 99 వేల క్యూసెక్కుల వరద రాగా, ప్రస్తుతం కేవలం 19 క్యూసెక్కుల నీరే వచ్చింది. జలాశయ గరిష్ట సామర్థ్యం 37.64 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 23.78 టీఎంసీలకు నిల్వలు పడిపోయాయి. కృష్ణా ప్రధాన పాయపై ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలు నిండాలంటే 120 టీఎంసీలకు పైగా వరద రావాలి.

కృష్ణా ఉపనది భీమాపై మహారాష్ట్రలో ఉన్న ఉజ్జయినీ జలాశయానికి గతేడాది ఇదే సమయానికి 72వేల క్యూసెక్కుల వరద రాగా, ఈ ఏడాది ఇప్పటి వరకు చుక్కనీరు రాలేదు. జలాశయ నిల్వ సామర్థ్యం 123.29 టీఎంసీలు కాగా 49.07 టీఎంసీల నిల్వలున్నాయి. కృష్ణా మరో ఉపనది తుంగభద్రపై కర్ణాటకలో ఉన్న తుంగభద్ర జలాశయానికి గతేడాది ఈ సమయానికి 72వేల క్యూసెక్కుల వరద రాగా, ప్రస్తుతం 1,550 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. జలాశయ గరిష్ట సామర్థ్యం 105.78 టీఎంసీలు కాగా ప్రస్తుతం 9.38 టీఎంసీలే నిల్వ ఉన్నాయి. తెలంగాణలోని జూరాల ప్రాజెక్టుకు గతేడాది 1.17లక్షల క్యూసెక్కుల ప్రవాహం రాగా, ప్రస్తుతం ఎలాంటి వరద రావడం లేదు. జూరాల గరిష్ట నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలు కాగా, 5.85 టీఎంసీల నిల్వలున్నాయి. ప్రస్తుత సీజన్‌లో ఈ ప్రాజెక్టుకు ఇప్పటివరకు 4.13 టీఎంసీల వరద వచ్చి చేరింది. శ్రీశైలం జలాశయ గరిష్ట నిల్వ సామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 802 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో మాత్రమే ఉంది. నిల్వలు 42.21 టీఎంసీలకు తగ్గిపోగా, ప్రస్తుత సీజన్‌లో జలాశయంలోకి 5.6 టీఎంసీల వరద వచ్చి చేరింది. నాగార్జునసాగర్ గరిష్ట నిల్వ సామర్థ్యం 312.05 టీఎంసీలు కాగా, 5,224 క్యూసెక్కుల వరద వస్తుండడంతో 138.39 టీఎంసీల నిల్వలను కొనసాగిస్తూ విద్యుదుత్పత్తి ద్వారా 4,168 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

టుడేస్ న్యూస్
సినిమా కబుర్లు



# కష్టాల్లో కాపాడేవాడే నిజమైన రాజు'.. ట్రైలర్ రిలీజ్

రుత్విక్, విశాఖ ధిమాన్ జంటగా వస్తోన్న లేటేస్ట్ మూవీ రాజా ది రాజా. ఈ చిత్రానికి అనిల్ బోయిడపు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను వృందావన్ క్రియేషన్స్ బ్యానర్‌లో దాసరి నిహారిక నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్.


ఈ ట్రైలర్ చూస్తుంటే రాజు అనే కాన్సెప్ట్ ప్రధానంగా తెరకెక్కించినట్లు తెలుస్తోంది. రాజుల కాలానికి.. ప్రజెంట్‌కు లింక్ పెట్టి ఈ కథను రూపొందించినట్లు ట్రైలర్‌లో కనిపిస్తోంది. లవ్, ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా ఈ కథలో ఉండనున్నాయని ట్రైలర్‌లో చూపించారు. ఈ సినిమాకు మార్క్ కె రాబిన్ సంగీతమందించారు. ఈ మూవీలో సాయి కుమార్, నరేశ్, అవసరాల శ్రీనివాస్, విష్ణు, పార్వతీశం, రాజశ్రీ నాయర్, రోహిణి, భద్రం, మైమ్ మధు, ఆనంద్ కీలక పాత్రల్లో నటించారు. ఇంకెందుకు ఆలస్యం ట్రైలర్ మీరు కూడా చూసేయండి.

# అఖిల్‌పై ఆ భయం ఉండేది.. 'లెనిన్' చూసి ఆశ్చర్యపోయా : నాగార్జున



"లెనిన్' రాయలసీమ కథ. సింపుల్‌గా చెప్పాలంటే సీమలో జరుగుతున్న మహాభారతం. ఈ సినిమాకు ముందు అఖిల్ ఎక్కువగా అర్బన్ ఫిల్మ్స్ చేశాడు. మరి... ఈ సినిమాకి సూట్ అవుతాడా? అని ముందు నాకు భయంగా ఉండేది. కానీ సినిమా చూశాక, నేను కాదు... అందరూ ఆశ్చర్యపోయారు. 'లెనిన్' రోల్‌లోకి అఖిల్ వెళ్లిపోయాడు. సినిమా చూసిన తర్వాత లెనిన్ స్నేహాన్ని, ప్రేమను, పగని కూడా ప్రేమిస్తారు. లెనిన్ ను మీరు ఇంటికి తీసుకెళ్లిపోతారు. మీకు అఖిల్ కనపడడు... 'లెనిన్ ' కనిపిస్తాడు" అని నాగార్జున అన్నారు. అఖిల్, భాగ్యశ్రీ భోర్సే హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'లెనిన్ '. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మురళీ కిషోర్ అబ్బూరు (నందు) దర్శకత్వంలో అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 10న విడుదల కానుంది. ఆదివారం తిరుపతిలో జరిగిన 'లెనిన్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నాగార్జున మాట్లాడుతూ-- "ప్రేమ కోసం యుద్ధాలు జరిగాయి. ప్రేమకోసం రాజ్యాలు కూలిపోయాయి. 'లెనిన్'లో కూడా ఒక ప్రేమకథ ఉంది. నందు ఈ సినిమా కథ చెప్పడానికి వచ్చినప్పుడు ఇది శ్రీరామపురంలో జరిగే కథ అన్నాడు. 'శ్రీరామపురం' అంటే మా నాన్నగారు పుట్టిన ఊరు (కృష్ణా జిల్లా). అయితే ఈ శ్రీరామపురం చిత్తూరు జిల్లాలో అని చెప్పాడు. కానీ శ్రీరామపురం అంటే నాకో సెంటిమెంట్. దీంతో నందును కథ చెప్పమన్నాను. నందు కథ చెప్పడం మొదలు పెట్టాడు. ఇందులో పాత్రలు డిఫరెంట్‌గా అనిపించాయి. 'లెనిన్' సెకండాఫ్‌లోని ట్విస్ట్‌లను ప్రేక్షకులు ఊహించలేరు. మా పార్ట్‌నర్ నాగవంశీకి ఈ సినిమాపై ఎంత కాన్ఫిడెన్స్ అంటే... ఏపీ అంతా అతనే డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాడు. మన అందరికీ దేవుడు ఆ వెంకటేశ్వరస్వామి. నాన్నగారు ఎప్పుడూ అంటుంటారు ఆయనకు దేవుడు మాత్రం ప్రేక్షక దేవుళ్ళు అని. సో... ఈ ప్రేక్షక దేవుళ్లకు చెబుతున్నాను. జూలై 10న వస్తున్నాం. మనవాడు కొడుతున్నాడు" అని అన్నారు. అఖిల్ మాట్లాడుతూ-- "లెనిన్'ఉద్దేశం ఒకటే. నేను మీ ఇంటివాడినైపోవాలి. మీ సీమ బిడ్డ మురళీకిషోర్ రెండేళ్ల క్రితం ఈ సినిమా కథ చెప్పారు. నేను చేయాలనుకున్న కథ ఇదే అనిపించింది" అన్నారు. "ఈ మూవీలో భారతి అనే పాత్ర చేశాను. ఈ సినిమా నా కెరీర్‌లో చాలా స్పెషల్" అన్నారు భాగ్యశ్రీ బోర్సే. "నాగేశ్వరరావుగారి మనవడు, నాగార్జునగారి అబ్బాయి అఖిల్ గోల్డెన్ స్పూన్ తో పుట్టాడు. పెద్ద కష్టపడలేదని అంటుంటారు. కానీ సోల్ ఆఫ్ లెనిన్ వచ్చినప్పట్నుంచి 'అఖిల్ ఫస్ట్ టైమ్ కష్టపడుతున్నట్లు కనిపిస్తుంది కదరా' అనేవాళ్లు. ఈ అభిప్రాయాన్ని జనాల్లోకి తీసుకుని వెళ్లేందుకు అఖిల్‌గారు ఎంత కష్టపడ్డారో మేం చూశాం. ఇది రెగ్యులర్ మాస్ మూవీ కాదు. రెండు మూడు చోట్ల ఆడియన్స్ సర్‌ప్రైజ్ అవుతారు. అలాంటి స్క్రీన్‌ప్లే రాశాడు నందు" అన్నారు నాగవంశీ. బ్రహ్మాజీ, సునీల్ మాట్లాడారు.

## ఫుల్ స్పీడ్‌లో రవితేజ.. 'ఇరుముడి' రిలీజ్‌కు ముందే కొత్త సినిమా, శ్రీవిష్ణుతో మల్టీస్టారర్?




మాస్ మహారాజా రవితేజ వరుస ప్రాజెక్ట్‌లతో దూసుకుపోతున్నారు. ఈ ఏడాది సంక్రాంతికి ప్రేక్షకులను అలరించిన ఆయన, ఇప్పుడు మరోసారి బిజీ షెడ్యూల్‌తో అభిమానులకు వరుస సినిమాలను అందించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం నటిస్తున్న ఆధ్యాత్మిక యాక్షన్ డ్రామా 'ఇరుముడి' చివరి దశ షూటింగ్‌లో ఉండగానే, మరో కొత్త ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, 'రాజా రాజా చోర' ఫేమ్ దర్శకుడు హసిత్ గోలి దర్శకత్వంలో రవితేజ ఓ వినోదాత్మక చిత్రంలో నటించనున్నారని తెలుస్తోంది. ఈ సినిమాలో టాలెంటెడ్ హీరో శ్రీవిష్ణు కూడా కీలక పాత్రలో కనిపించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి.వీశీజఱవం హసిత్ గోలి శైలికి తగ్గట్టుగా హాస్యం, వినూత్న కథనం ప్రధాన బలాలుగా ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు సమాచారం. ఈ నెలలో పూజా కార్యక్రమాలతో సినిమాను ప్రారంభించి, వచ్చే నెల నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారట. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఈ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌పై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇదిలా ఉంటే, రవితేజ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఇరుముడి' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ సినిమా భక్తి, కుటుంబ భావోద్వేగాలు, యాక్షన్ అంశాల మేళవింపుగా రూపొందుతోంది. ఈ చిత్రాన్ని ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు.ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'ఇరుముడి కట్టు.. శబరిమల ఎక్కు' పాటకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

# అఖిల్ అక్కినేని 'లెనిన్' లో తారక్ రోల్ ఏంటీ.. హైప్ పెంచేస్తున్న నయా పోస్టర్



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని అఖిల్ లాంగ్ గ్యాప్ తర్వాత 'లెనిన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడని తెలిసిందే. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రం జులై 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ లాంచ్ చేసిన కొత్తపోస్టర్ అభిమానులు, మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తోంది. ఈ మూవీలో జూనియర్ ఎన్టీఆర్ కూడా భాగం కాబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. అదెలా అంటే తాజా పోస్టర్‌లో టైగర్ లుక్‌తో పాటు లెనిన్ టైటిల్ లోగోను చూడొచ్చు. ఇంతకీ ఈ కొత్త పోస్టర్ వెనుకున్న సీక్రెట్ ఏంటంటే.. ఈ చిత్రానికి యంగ్ టైగర్, మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ అందించడమే కాకుండా సినిమా కథనాన్ని వివరించబోతున్నాడట. ఈ పోస్టర్‌తో సినిమాలో తారక్ రోల్ ఏంటనేది క్లారిటీ ఇచ్చేసినట్టేనని అర్థమవుతోంది. ఈ మూవీని అన్నపూర్ణ స్టూడియోస్‌తోపాటు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై అక్కినేని నాగార్జున, నాగ వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ చిత్రంలో శివాజీ, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన లెనిన్ టైటిల్ గ్లింప్స్ మూవీ విలేజ్ బ్యాక్‌డ్రాప్ నేపథ్యంలో సాగనున్నట్టు హింట్ ఇచ్చేసింది. లెనిన్ పోస్ట్ థియాట్రికల్ రైట్స్‌ను పాపులర్ టెలివిజన్ నెట్‌వర్క్ జీ దక్కించుకుంది. జీ నెట్‌వర్క్ లెనిన్ మూవీ డిజిటల్, శాటిలైట్ రైట్స్‌ను దక్కించుకుంది. థియాట్రికల్ రన్ తర్వాత జీ5లో ప్రీమియర్ కానుంది. అంతేకాదు జీ తెలుగు, జీ సినిమాలులో టెలివిజన్ ప్రీమియర్ కానుంది. ఆయా ప్లాట్‌ఫాంలలో విడుదల తేదీలపై మేకర్స్ థియాట్రికల్ రిలీజ్ తర్వాత క్లారిటీ ఇవ్వనున్నారు.

# ఓటీటీలోకి వచ్చి రెండు రోజుల్లోనే మాయమైన 'సత్లుజ్'.. ఈ సినిమా వెనుక ఇంత పెద్ద కథ ఉందా?




సాధారణంగా ఒక సినిమా విడుదలకు ముందు ఎన్నో అడ్డంకులు ఎదుర్కొంటుంది. సెన్సార్ సమస్యలు, కోర్టు కేసులు, ఆర్థిక ఇబ్బందులు, టైటిల్ వివాదాలు వంటి కారణాలతో సినిమాలు వాయిదా పడటం కొత్త విషయం కాదు. అయితే ఓటీటీలో విడుదలైన కేవలం రెండు రోజుల్లోనే స్ట్రీమింగ్‌ను నిలిపివేయడం మాత్రం అరుదుగా జరిగే పరిణామం. ఇప్పుడు పంజాబీ స్టార్ నటుడు, గాయకుడు దిల్జిత్ దొసాంజే ప్రధాన పాత్రలో నటించిన 'సత్లుజ్' సినిమా ఇదే కారణంగా దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పంజాబ్‌కు చెందిన ప్రముఖ మానవ హక్కుల కార్యకర్త జస్వంత్ సింగ్ ఖల్రా జీవిత కథ ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది. 1990లలో పంజాబ్‌లో అదృశ్యమైన పలువురు వ్యక్తుల కేసులను పరిశోధించి కీలక ఆధారాలను వెలికితీసిన ఖల్రా, అనంతరం 1995లో హత్యకు గురయ్యారు. ఆయన జీవితంలో జరిగిన వాస్తవ సంఘటనలను ఆధారంగా తీసుకుని దర్శకుడు హనీ ట్రెహన్ ఈ చిత్రాన్ని రూపొందించారు. మొదట ఈ సినిమాకు 'ఘల్లుఘరా' అనే టైటిల్ ప్రకటించారు. అనంతరం దాన్ని 'పంజాబ్ 95'గా మార్చగా, చివరికి ఓటీటీ విడుదల సమయంలో 'సత్లుజ్' పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఈ సినిమా 2022లోనే పూర్తయినప్పటికీ విడుదల మాత్రం సాధ్యం కాలేదు. కారణం సెన్సార్ వివాదాలు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ) మొదట కొన్ని హింసాత్మక సన్నివేశాలు, సంభాషణలు, టైటిల్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ 21 మార్పులు సూచించింది. నిర్మాతలు ఆ మార్పులు చేసిన తర్వాత మళ్లీ సెన్సార్‌కు వెళ్లగా, ఈసారి ఏకంగా 127 కట్స్ సూచించినట్లు సమాచారం. అంతటి మార్పులు చేస్తే సినిమా అసలు ఉద్దేశమే దెబ్బతింటుందని భావించిన చిత్రబృందం కోర్టును ఆశ్రయించింది. దీంతో సినిమా విడుదల మరింత ఆలస్యమైంది. థియేటర్లలో విడుదలకు మార్గం సుగమం కాకపోవడంతో, చిత్రబృందం ఎలాంటి హడావుడి లేకుండా జూలై 3న జీ5 (జుజు5) ఓటీటీ వేదికగా 'సత్లుజ్'ను విడుదల చేసింది.ఈ సందర్భంగా హీరో దిల్జిత్ దొసాంజే స్పందిస్తూ.. ఓటీటీలో విడుదలైనది పూర్తిస్థాయి ఒరిజినల్ వెర్షనేనని, ఒకవేళ కట్స్ చేసి విడుదల చేసి ఉంటే తాను ఆ సినిమాను ప్రమోట్ కూడా చేసేవాడిని కాదని స్పష్టం చేశారు. అయితే విడుదలైన రెండు రోజులకే భారతదేశంలో జీ5 ప్లాట్‌ఫామ్ నుంచి సినిమా కనిపించకుండా పోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. దీనిపై స్పందించిన జీ5 యాజమాన్యం.. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో సినిమాను తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని, చట్టపరమైన అంశాలను పరిశీలించిన తర్వాత మళ్లీ అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశం ఉందని తెలిపింది. అయితే సినిమా తొలగింపుకు అసలు కారణం ఏమిటన్న విషయాన్ని మాత్రం అధికారికంగా వెల్లడించలేదు. దీంతో సోషల్ మీడియాలో అనేక ఊహాగానాలు మొదలయ్యాయి.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223